స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 328 • హైదరాబాద్ 20-12-62 గురువారం • 4 పేజీలు 7 నయాపైసలు

ఇప్పటికి కేంద్రంవద్దకు 20న్నర కోట్ల రక్షణనిధి చేరిక

న్యూఢిల్లీ, డిసెం 19

ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వంవద్ద అమలయిన జాతీయ రక్షణనిధి వసూళ్ళు ఇప్పటికి 20.58 కోట్ల రూపాయలయినవి. బిటన్ నుండి చేరిన 7.55 లక్షలు, ఇతర దేశాలనుండి వసూరిన మరో 8.78 లక్షల వసూళ్ళు కూడా యీ లెక్కలో వచ్చాయి. ఈ నగదు వసూళ్ళు కాక దాదాపు 67298 తులాల బంగారం కూడా యిప్పటికి రక్షణనిధి నిమిత్తం కేంద్రంవద్దకు చేరింది.

మద్రాసు - హైదరాబాద్ లమధ్య మూడోతరగతి ప్రత్యేక నిద్ర బోగీ

బొంబాయి, డిసెం 19

మద్రాసు - హైదరాబాద్ ల మధ్య డిసెంబరు 26 నుండి రెండుబోగీలు కలిపిన మూడో తరగతి స్లీపింగ్ బోగీ ఏర్పాటు చేయబడుతున్నది. ఇందులో కూర్చునే సీట్లు కూడా ఉంటాయి. ఈ ప్రత్యేక బోగీ జి. టి. ఎక్స్‌ప్రెస్‌కు తగిలించబడుతుంది.

బేందిలా దక్షిణాన చైనావారి ఉనికిపై కేంద్రప్రభుత్వదర్యాప్తు

చైనావారి నిర్బంధం కనీస చర్య మాత్రమే

పెకింగ్ ఆరోపణల్ని ఖండిస్తూ స్వదేశానికి వెళ్లిపోదలిచేవారిని పంపిస్తామని కేంద్ర ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, డిసెం 19

భారత ప్రభుత్వం దురుద్దేశాలు లోపల ఉంచుకొని తమ దేశంలోని చైనా జాతీయుల్ని నిర్బంధించిందంటూ పెకింగ్ చేసిన ఆరోపణల్ని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి నిరాధారాలని కల్పితాలని త్రోసిపుచ్చారు. చైనాకు వెళ్ళిపోదలిచినవారు ఉంటే వారిని నిర్బంధం నుండి విడిచిపుచ్చి పంపగలమని కూడా ఆయన తెలిపారు.

కేరళపై సమ్మిళిత దాడి పరిస్థితుల మధ్య చైనా దండయాత్ర విరమించి నప్పుడు దేశరక్షణ దృష్ట్యా యుద్ధరంగానికి సమీపముగా ఉన్న ప్రదేశాల్లోని చైనా వారిని - త్రిపుర మేఘాలయ 5 జిల్లాలు, అస్సాం - విదేశీయుల తట్టుకు కింద నిర్బంధించి రాంచీలోని దేవుడి శిబిరంలో ఉంచారు. వీరంతా 2 వేల మంది ఉంటారు వీరిని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి కలిశారు కూడా. చైనా దండయాత్ర ప్రారంభించిన వాతావరణంలో తమకి ప్రభుత్వమైనా చేయగల కనీస చర్యల్లో ఇదొకటేగాని మరేమీ కాదని విశ్వాసంలో ఉన్న చైనావారిని నిర్బంధించి ప్రమాదకారులుగా పరిగణించి వారిని విడుదల చేస్తామని చైనాకే వెళ్ళిపోదలుచుకున్న వారిని పంపిస్తామని విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. ఈ నిర్బంధితుల్లో విధ్వంసక కార్యకలాపాలు సాగిస్తున్నవారు కూడా ఉన్నారన్నారు. ఈ నిర్బంధాలు తమిళనాడు కన్వెన్షన్ నిర్ణయాలకు విరుద్ధమనే వాదాన్ని కూడా ఆయన త్రోసిపుచ్చారు.

నేడుకూడా న్యూఢిల్లీలో యిద్దరు చైనావారు అరెస్టయ్యారు. 2-రోజుల క్రితం యిప్పటికి 8 మంది చైనావారిని ఢిల్లీలో అరెస్టు చేశారన్న మాట.

బోందిలా పరిసరాలలో చైనావారు

బోందిలా పరిసరాల్లో చైనావారు ఉన్నారని వారు పట్టడానికి దక్షిణ దిశలో ఉంటున్నారని కేంద్రానికి వర్తమానాలు వచ్చాయనీ యీవిషయంలో భారతప్రభుత్వము పరిశీలన-దర్యాప్తు జరుపుతున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు తెలిపారుకూడా. బోందిలా పొరపాటున యంత్రాంగము కూడా చైనావారు పరిసరాలలో ఉన్నట్లు తెలిపిందట. బోందిలానుండి వెళ్ళిపోతూ చైనావారు సందుల్ని, ఆవుల్ని సలారీ భారముకుండి వెంటతీసుకుపోయారట. ఫర్నిచర్, అనుపత్రి పరికరాలు కూడా వెంటతీసు కొనిపోయారని అయన చెప్పారు.

ఉపాధి నిరలంకృతమైన రిపబ్లిక్ డే

మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపిన

బొంబాయి, డిసెంబర్ 19

ఈపారి రిపబ్లిక్ దినోత్సవానికి ప్రభుత్వ భవనాల్ని విద్యుద్దీపాలంకారాలతో శోభాయమానము చేయడము ఉండదనీ అలాగే ప్రయివేటుభవనాల అలంకరణలు కూడా పరిమిత పరుపబడుతాయనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. కన్నంవార్ నేడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

బొంబాయిలో జరిగినట్లే నోట్ల ఓటింగును నిర్వహించదలుస్తూ పూనాకుండి ఇతర నగరాలనుండి ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చినట్లాయన తెలిపారు కూడా.

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం సర్వసభ్య మహాసభ 31వ తేది సాయంత్రం 5-30 లకు నిలయ భవనంలో జరుగుతుంది.

మేడ్చెల్ పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ వెంకట్రామారెడ్డి జాతీయ రక్షణనిధికయి సమితి ఆధ్వర్యాన నిర్వహింపబడిన సినిమా ప్రదర్శనం వసూళ్ళు మొత్తం రు 17195లను 18వ తేదీన లిబర్టీటాకీసులో ముఖ్యమంత్రికి సమర్పిస్తున్నప్పుడు తీసిన చిత్రం.

భారీ యంత్రాలు బొగ్గుగనుల యంత్రాల నిర్మాణం

రాంచి దుర్గాపూర్‌లలో కర్మాగారాల స్థాపన ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెం 19

రాంచిదుర్గాపూర్‌లలో భారీ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్ యూనిట్లుస్థాపన నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించి జరుగుతుందని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. సోవియటు యూనియన్ చెల్లింపు సేకియాల సహాయంతో ఈ యూనిట్లు నిర్మింపబడుతున్నవి. వీనిలో భారీ యంత్రాల నిర్మాణానికి కర్మాగారం, భాండారీ కర్మాగారం, భారీయంత్రాల పనిముట్ల కర్మాగారం రాంచిలోను బొగ్గుగనుల యంత్రసామగ్రి ఉత్పత్తి చేసే కర్మాగారం దుర్గాపూర్‌లోను ఏర్పరచబడుతవి.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ విభాగంలోని ఉక్కుకర్మాగారాల విస్తరణ గూర్చి నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించి జరుగుతున్నదన్నారు. బొకారో ఉక్కు కర్మాగారాన్ని గూర్చి నివుణుల నివేదికయి ఎదురు చూస్తున్నామన్నారు. ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం అన్ని కర్మాగారాల నిర్మాణపు పని శీఘ్రగతిసాగిపోతున్నదన్నారు. 1966 మధ్యలో భారీ యంత్రాల నిర్మాణ కర్మాగారం ఉత్పత్తి మొదలవుతుంది. 1964లో ఇది 55 ఎలక్ట్రిక్ క్రేన్‌ల తయారుచేయగలదు. వీనిలో 10మంది 150 టన్నుల వరకుంటుంది. ఒక ఆయిల్ డ్రిల్లింగ్ రిగ్ గూడా తయారు చేయబడుతుంది. 1965 లో 24500 టన్నుల యంత్ర సామగ్రిని ఉత్పత్తి చేస్తుంది. దీనిని కలుపుకొని 85 శాతాలు అవుతవి. సోవియట్ యూనియన్ సహాయముతో ఈ కర్మాగార ఉత్పత్తిశక్తి 45 వేల టన్నులనుండి 80 వేల టన్నులకు పెంచబడగలదు. 1967-68లో ఉక్కుకి కర్మాగారము రాగలదు. ఆ సంవత్సరమునుండి ఈ కర్మాగారము ఏటా ఒక మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే కర్మాగార యంత్ర సామగ్రిని ఉత్పత్తిచేయగలదు. రాంచిలో భాండారిఫౌండ్రీపాంటు చెక్ ప్రభుత్వ సహాయముతో నిర్మింపబడుతుంది. దీనిశక్తి 45 వేల టన్నుల నుండి 80 వేల టన్నులకు పెంచబడగలదు. ఈ ఫౌండ్రీ ఇనుము భాండారీ 1964లోను ఉక్కుభాండారీ 1965లోను పూర్తి భాగాలు ఇతర ఫ్యాక్టరీలలో చిన్న తరహా కాస్టింగ్ యంత్రాలు ఉత్పత్తి చేయబడుతవి.

రాంచిలో ఏర్పరచబడే భారీయంత్ర పరికరాల ఫ్యాక్టరీ ఏటా 600భాగాల ఉత్పత్తి చేయగలదు. దుర్గాపూర్‌లో నిర్మించబడే బొగ్గు ప్రత్యామ్నాయ యంత్రాల ఫ్యాక్టరీ ఏటా 45వేల టన్నుల యంత్రాల ఉత్పత్తి చేస్తుంది. మరొక స్థలములోగూడా బొగ్గుగనుల యంత్రాల కర్మాగారాన్ని పోలిష్ సహాయముతో ఏర్పాటుచేసేప్రతిపాదనగలదు. బొగ్గును శుభ్రపరచే కేంద్రాలు దుర్గాపూర్ రాంచీలలో ఏర్పరచబడుతవి. శుద్ధపరచిన బొగ్గును అలాయి ఉక్కు ప్రాంతాలకు మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది.

వచ్చే వేసవిలో దక్షిణ కొరియాలో తిరిగి పౌర పాలన స్థాపన

సియోల్, డిసెం 19

దక్షిణ కొరియాలో డిసెంబరు 26 నుండి నూతన రాజ్యాంగం అమల్లోకి రానున్నది.

ప్రస్తుత సైనిక ప్రభుత్వ కాలాన్ని అత్యంతో సైనిక ప్రభుత్వం మొదటి చర్యగా ప్రకటించిన రాజ్యాంగ సవరణ బిల్లును సోమవారంనాటి రిఫరెండంలో 78.78 శాతం ప్రజలు అనుకూలముగా ఓటుచేశారు.

అల్బూకర్క్ విగ్రహం కూల్చివేత

పాంబింలో విమోచన దినోత్సవ విన్యాసానంతర సంఘటన

పాంబిం, డిసెం 19

1510వ సంవత్సరం నవంబరు 25 న ముస్లిం పాలకుల నుండి గోవాను తిరిగి స్వాధీనపరచుకొన్న అల్బనో అల్బూకర్క్ శిలప్రమాణ విగ్రహాన్ని ఎవరో యీ ఉదయం కూల్చివేశారు.

గతరాత్రి 1-30కు గోవా విమోచన ప్రథమ వార్షికోత్సవ సందర్భముగా జరిగిన టార్చిలైటు ఊరేగింపు విన్యాసం ముగిసింది. ఆజాద్ మైదానములో యీ ఉత్సవం ముగిసినప్పటికి అక్కడ విగ్రహం ఉంది. ఉదయం 7.30కు చూస్తే విగ్రహం క్రిందపడి ఉంది, దాని తల ఏమైందో కనిపించ లేదు.

కొన్నాళ్ళక్రితం గోవాపరిపాలనా యంత్రాంగంవారు పణజీ ప్రాంతాన్ని పాటించి ఆ విగ్రహాన్ని తీసివేయాలిసిందిగా పాంబిం మున్సిపలు అధికారుల్ని కోరిఉన్నారట.

శ్రీడాంగే లండన్ చేరిక

లండన్, డిసెంబర్ 19

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఏ. డాంగే గతరాత్రి బ్రిటన్‌కు వచ్చారు. ఆయన బ్రిటన్ కమ్యూనిస్టు వాయకులతో సంప్రదింపులు జరుపుతారని తెలుస్తున్నది.

దేశపు ఎగుమతుల పెరుగుదల

క్రిందటికన్న యీ యేడాది 7కోట్ల మేరకు అధిక్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

భారతదేశంనుండి 1961, నవంబరు మాసంలో రూ 58.4 కోట్ల విలువ చేసే సరుకులు మాత్రమే ఎగుమతి కాగా 1962 నవంబర్ మాసంలో దాదాపు రూ. 65.8 కోట్ల విలువచేసే సరుకులు ఎగుమతి అయ్యాయి. అంటే పూర్వకంటె సుమారుగా ఏడు కోట్ల రూపాయల విలువగల సరుకులు ఎగుమతి అయ్యాయి.

1962-63 వ సంవత్సరపు మొదటి ఎనిమిది నెలలో అనగా 1962 ఏప్రిల్ నుంచి నవంబరు వరకు మొత్తం రూ. 450.7 కోట్ల విలువచేసే సరుకులు ఎగుమతి అయ్యాయి గత సంవత్సరంలో మొదటి ఎనిమిది నెలలో రూ. 688.3 కోట్ల విలువచేసే సరుకులు మాత్రమే ఎగుమతి అయ్యాయి. అనగా గతంలో కంటె అనమునగా రూ. 13.5 కోట్లు విలువగల సరుకులు ఎగుమతి అయ్యాయి.

1962 నవంబరు మాసంలో రూ. 93 కోట్ల విలువ చేసే సరుకులు దిగుమతి అయ్యాయి. 1962-63వ సంవత్సరంలో మొదటి ఎనిమిది నెలల కాలంలో అనగా 1962 ఏప్రిల్ నుంచి నవంబరు వరకు సుమారు రూ 688 కోట్ల విలువ చేసే సరుకుల దిగుమతి అయ్యాయి. గత సంవత్సరంలో మొదటి 8 నెలల కాలంలో దాదాపు రూ. 714 కోట్ల విలువగల దిగుమతి చేసుకోడంజరిగింది.

ఈజిప్టుతో కొత్త వాణ్యం

ఒడంబడిక

ఈజిప్టుతో కొత్త వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోడానికి కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వోరా నాయకత్వాన ఐదుగురు అధికారుల బృందం రేపు కైరోకు వెళ్తున్నది. మూడేళ్ళపాటు అమల్లో ఉండే కొత్త ఒప్పందం క్రింద ఈజిప్టునుండి బియ్యం, పత్తి దిగుమతి అవుతుంది. ప్రస్తుతం ఈజిప్టుకు ఏటా 1.5 కోట్ల విలువగల సరుకులు ఎగుమతి అవుతే ముప్పాతిక సరుకులు పత్తివి కాగుతున్నాయి.

మీ శ్రమ కూడా యుద్ధసన్నాహమే

ఆకాశవాణి నుండి ప్రతిదినం ప్రబోధాత్మక ప్రసారాలు

నూతన దేశభక్తి గీతాల రచనకు ప్రోత్సాహం

హైదరాబాదు, డిసెం 19

ఆకాశవాణి హైదరాబాదు-విజయవాడ కేంద్రాల సంయుక్త కార్యక్రమాల సంపా సంఘం సమావేశం నేడిక్కడ జరిగింది. హైదరాబాదు కేంద్ర డైరెక్టరు శ్రీ కె. వి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రజలకుకాలా సంఘటనలను, సమాచారాన్ని తెలియచేయడానికి, జాతీయ రక్షణ కృషి నిర్వహణలో ప్రజల ధైర్యోత్సాహాలను పెంపొందించడానికి హైదరాబాదు-విజయవాడ కేంద్రాలు రెండూ ప్రసారం చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను ఈ సమావేశం క్షుణ్ణంగా చర్చించింది.

జాతీయ అవాంతర పరిస్థితి దృష్ట్యా యీ రెండు స్టేషన్‌ల నుండి ప్రతిదినం ప్రబోధాత్మక ప్రసారాలు వివిధకార్యక్రమాలందుసాగుతున్నాయి. ఉదయం 6-55లకు మార్తి ముక్తావళి, 7-15లకు ప్రస్తుతాంశము ప్రతిరోజూ ప్రసారమౌతున్నాయి, అదివారాలందు మధ్యాహ్నము 1 గంటకు మహిళల కార్యక్రమములో "వీరనారి-విజయశోభ", సాయంత్రము నగరవాణిలో "త్యాగానికిదే తరుణం", కార్యక్రమాలుంటున్నాయి. సోమవారము సాయంత్రము 7-15లకు "విజయపథం", మంగళవారము మధ్యాహ్నం కార్మికుల కార్యక్రమములో "కృషిలోనే విజయం", బుధవారం మధ్యాహ్నము మహిళల కార్యక్రమంలో "విజయోస్తోంది వారిలోకం", గురువారం సాయంత్రము 7-15కు "ఇది మన వారి" మున్నగు ప్రత్యేక ప్రబోధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శనివారము సాయంత్రం 7-15లకు "సమాలోచన" అనే శీర్షికను చర్చావేదికకూడా ప్రసారమవుతున్నది. బాలల కార్యక్రమాలలో కూడా ప్రబోధాంశాలుంటున్నాయి.

గ్రామ శ్రోతలకుగాను గ్రామస్థుల కార్యక్రమములో రక్షణకృషి ప్రచారాన్ని ఈ రెండు కేంద్రాలు అత్యుత్తమంగా అందచేస్తున్నాయి. అత్యవసర పరిస్థితికి సంబంధించిన విశేషాంశాలు వారం వారం పాఠశాలా విద్యార్థుల కార్యక్రమములో చేర్చబడ్డాయి. ఈ కార్యక్రమాలద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు దేశ పరిస్థితిని గురించిన పూర్వసమాచారము అందచేయబడుతున్నది.

ఈ కేంద్రాలు కొత్త దేశభక్తి గీతాలను తయారుచేసి ప్రసారం చేస్తున్నాయి. దేశభక్తి గీతాలను రచించి చేసి, ప్రసారం చేసే కార్యక్రమాన్ని కొనసాగించాలని యీ సంఘము సూచించింది. వాటిలో ఉత్తమమైన వాటిని పత్రికలకు పంపడంద్వారానూ ఆకాశవాణి ప్రోగ్రాం పత్రికలలో ప్రచురించడము ద్వారానూ వాటికి విస్తృతప్రచారమివ్వాలని నిర్ణయించబడింది.

తెలుగు, ఉర్దూ వార్తా ప్రసారాంశము, శైలిలను గురించి చర్చించి సంతృప్తి వ్యక్తపరచబడింది. ఢిల్లీ, హైదరాబాదు కేంద్రాలు తెలుగు, ఉర్దూవార్తా ప్రసారాం ప్రమాణం సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడింది.

ఈసమావేశానికి హాజరైన వారిలో శ్రీమతి అమ్మన్నరాజా, ఎమ్. పి. శ్రీమతి వై. సి శాకుమారి, శ్రీమతి హేమలతా అందరావు, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, ఎమ్. ఎల్. సి. ప్రొఫెసర్ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ బూదన్న ఎం.ఏ. ప్రొఫెసర్ హెచ్. ఎ. శాస్త్రి, శ్రీ ఎస్. ఎ. రామానుజరావు, శ్రీ రామస్వామి నాయుడు, శ్రీ దంటు భాస్కరరావు వున్నారు.

దేశ రక్షణకు సర్వ సమాయత్త దీక్ష

జాతీయ రక్షణమండలి ద్వితీయ సమావేశంలో సింహావలోకనం

న్యూఢిల్లీ, డిసెం 19

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన రాష్ట్రపతి భవనంలో ఈ ఉదయం జాతీయ రక్షణ మండలి రెండవ సమావేశం జరిగింది. ఒక్కరు తప్ప తక్కిన సభ్యులంతా సమావేశానికి హాజరైనారు. రాజస్థాన్, ఒరిస్సా ముఖ్యమంత్రులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూ పరిస్థితిని సమీక్షించి నవంబరు 8వ తేదీ నాడు జాతీయ రక్షణ మండలి మొదటి సమావేశం తరువాత జరిగిన సంఘటనలను సింహావలోకనం చేశారు. దేశ రక్షణ నిమిత్తం సర్వశక్తులా సమాయత్తం కావాలన్న సంకల్పం సర్వేసర్వత్రా ప్రజలలో కనిపిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి యిటీవల లడాఖ్, నేఫాలలో సందర్శించారు. సైన్యంలోని ఆఫీసర్లలోనేమి, ఇతర విభాగాలలోనేమి, యీ రెండు ప్రాంతాలలోను ఉన్న పౌర జనాభాలోనేమి రక్షణకృషిపై ధైర్యస్థయిర్యాలు దృఢంగా వున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నవంబరు 26, డిసెంబరు 17వ తేదీలలో జరిగిన సైనిక వ్యవహారాల సంఘము సమావేశాలలో చర్చలు ఎలా జరిగిందీ వాటి సారాంశాన్ని రక్షణ మంత్రిమండలికి తెలియచేశారు. అనేక రాష్ట్రాలలో సాయుధసైన్యాల నిర్మాణదిమీద ఆధారపడిన ఆశితుల నిమిత్తము మంజూరు చేసిన వివిధ సౌకర్యాలను, రాయితీలను ఆయన యీ సందర్భములో పేర్కొన్నారు. పలురాష్ట్రాలలో సైనిక చర్యలలో నిహతులైన లేదా విశేషగుణులైన సైనికుల ఆశితులకు ఆర్థిక సహాయం కింద టోకుగా గ్రాంటులు మంజూరు చేయడమేకాక వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యముకూడా కల్పించబడింది. కొన్ని రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ఈరాష్ట్రాలకు చెందిన జూనియర్ కమీషన్డు ఆఫీసర్లు సాయుధ సైన్యాలలోని ఇతర నిర్బంధి కాబూకు పిల్లలకు విద్యా సౌకర్యాలు మంజూరు చేయబడ్డాయి. రక్షణ ప్రయోజనాల నిమిత్తము ప్రస్తుతం పౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏ విధముగా వినియోగిస్తున్నదీ తడి ఆర్మి మునీభవించేసిన ఆహారపదార్థాల తయారీలో ఇంతవరకూ ఎలా కృషి జరిపిందీ కూడా రక్షణ మంత్రి వివరించారు.

దేశీయ వ్యవహారాల మంత్రి ప్రజా సంబంధాల సంఘంచేసిన కృషిని సమీక్షించారు. సమాచారాన్ని ప్రచారం చేసే విషయంలో యీ సంఘం అనేక ఉపయోగకరమైన సూచనలు చేసింది. ఆయా ప్రాంతాలలో రెజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటుచేయాలనీ అక్కడ ఆయా కార్యకలాపాలలో పాల్గొనగోరే స్వచ్ఛందసేవకులు తమ పేర్లను నమోదుచేసుకోడానికి అవకాశము కల్పించాలనీ యీ సంఘము సూచించింది.

పౌర పౌరమండలికృషిని గురించి ఆ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ వివరించారు. పౌరులను సమైక్యంగా సమాయత్తపరచడము కోసం రాష్ట్రమండలుల వివిధస్వచ్ఛంద సంస్థల కృషిని సమన్వయపరచడము ఈ కేంద్ర పౌరమండలి ముఖ్యలక్ష్యం, అని ఆమె వివరించారు. నిధుల సేకరణ, వస్త్రాల సహకారం, సైనికకుటుంబాల సంక్షేమం, సౌకర్యాలు, స్వచ్ఛంద వైద్యసేవ యిలా వివిధ కార్యకలాపాలు చూడడానికి యీ మండలి అనేక ఉపసంఘాలుగా విభక్తమయింది. ఉన్నియుక్తులు అల్లేనిమిత్తం ఊలు సప్లయి చేయవలసిందిగా అనేక రాష్ట్రాలు కోరాయి. రూ. 5 లక్షల పైచిలుకు విలువగల ఊలు వారికి వరళా చేయబడింది. నర్సులు, సంక్షేమ కార్యకర్తలు, పాఠశాలల పర్యవేక్షకులు, టెలిఫోన్, వైర్లెస్ ఆపరేటర్లూ మొదలైన వారికి శిక్షణ యిప్పించేందుకు కేంద్ర పౌర మండలి ఏర్పాట్లు చేస్తోంది.

జాతీయ రక్షణ మండలి మళ్ళీ ఆనవరి 19 ఉదయం సమావేశం కావాలని నిర్ణయించబడింది.

తెలంగాణలో మూడు నెలలలోగా 60 వేల ఎకరాల భూమి పంపిణీ

భూదానోద్యమ వినోబాజీ ఆదేశం ప్రకారం

హైదరాబాద్, డిసెం 19

తెలంగాణలో పలువురు భూదానముగా ఆచార్య వినోబాజీకి సమర్పించుకున్న మొత్తం 60 వేల ఎకరాల భూమి మూడు నెలలలోగా భూమి లేనివారికి పంపిణీ చేయబడుతుందని రాష్ట్ర భూదాన ఉద్యమప్రముఖుడు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు నేడు తెలిపారు. భూదానోద్యమ వినోబాజీ యీ భూముల పంపిణీ జరిపించాలని ఆదేశాలు పంపారట.

పాకిస్తాన్‌కు లొంగితే చైనాను నిగ్రహించలేము

కాశ్మీర్ చర్చల సందర్భంగా ఆర్.ఎస్.ఎస్. హెచ్చరిక

నాగపూర్, డిసెం 19

చైనాతో దౌత్యసంబంధాల్ని వెంటనే తెగతెంపులు చేసుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ కేంద్రీయ కార్యకారి మండలి తీర్మానించింది. చైనా సామ్రాజ్య వాదాన్ని విరోధించాలంటే టిబెట్ స్వాతంత్ర్య పునరుద్ధరణ అవశ్యకమని ఆ తీర్మానములో ఉంది. నేపాలులో సంబంధాల్ని అభివృద్ధి చేసికోవాలని కూడా యీ తీర్మానములో ఆర్.ఎస్.ఎస్. ప్రభుత్వాన్ని కోరింది

దేశ రక్షణ కృషిలో సర్వవిధాలా పాల్గొని ఆర్.ఎస్.ఎస్. సభ్యులు చేయూత నివ్వాలని తీర్మానములో పేర్కొనబడింది.

పాకిస్తానుతో కాశ్మీర్ చర్చల సందర్భంగా ఏ మాత్రము లొంగుబాటు చూపరాదని పాకిస్తానుకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలు ఆమోదింపరాదని కాశ్మీరు విషయములో దురాక్రమణదారులైన పాకిస్తానుకు రాయితీలిస్తే మరో దురాక్రమణదారును నిగ్రహించడము కష్ట సాధ్యమనీ ఆర్.ఎస్.ఎస్. హెచ్చరించింది.

ఆర్.ఎస్.ఎస్. కేంద్రీయ కార్యకారి మండలి సమావేశాలు రెండు దినాలు ఇక్కడ జరిగాయి.

సెనెగల్ ప్రధాని అరెస్టు

మరి ముగ్గురు మంత్రులుకూడా

డాకార్, డిసెం 19

సెనెగల్ రిపబ్లిక్ ప్రధాని మామదౌదియా మరి ముగ్గురు మంత్రులు నేడు అరెస్టు చేయబడ్డారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సెనెగల్ అధ్యక్షుడు సెంగార్ తానే ప్రధానిగా నేడు కొత్తమంత్రి వర్గాన్ని ప్రకటించాడు. అందులో మామదౌదియా ప్రభుత్వంలోని 7గురు మంత్రులు చేర్చుకోబడ్డారు.

పెకింగ్‌కు సర్వ సేవా సంఘ స్నేహయాత్ర

ప్రతివారూ మద్యం సేవించే వీలుకలిపిస్తే ఇక దేశాన్ని రక్షించే దెవ్వరని శ్రీ మన్ మోహన్ చౌదరి ప్రశ్న

హైదరాబాదు, డిసెం 19

చైనా-ఇండియాలమధ్య సైనిక సమ్యం పరిష్కారము కావడానికి ఢిల్లీ నుండి పెకింగుకు తంపెట్టబడిన స్నేహయాత్ర దోహదకారి కాగలదని అఖిల భారత సర్వసేవాసంఘ అధ్యక్షుడు శ్రీ మన్ మోహన్ చౌదరి వేళక్కడ అన్నారు.

చైనా ప్రజలకూ ఇండియాకు చైనాకాంచినఆక్రమదండయాత్రకు సముఖులే అనుకోడం సరికాదనీ ఇరు దేశాల ప్రజలమధ్య ఏమీ వైషమ్యాలు లేవనీ ఆయన పేర్కొన్నారు. భారత దేశంపై చైనామహాక్రమణ ప్రస్తుతమైన అన్యాయ చర్య, చైనాదాడిని ఇండియా ఎదుర్కొనడం న్యాయమైన విషయము. ఇండియా న్యాయానికే నిలుస్తుంది. భారత ప్రభుత్వ చర్య న్యాయమైనదికాబోతే అహింసనే కంకణం కట్టుకొన్న సర్వోదయ కార్యకర్తలు ఆ చర్యను తప్పక ఎదిరించేవారు అని శ్రీ మన్ మోహన్ చౌదరి విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

చైనా దురాక్రమణను అహింసాయుతముగా ఎదిరించి నిరోధించడానికి సర్వసేవాసంఘవారు యుద్ధరంగానికి శాంతి సైనికుల్ని పంపేవారే గాని చైనాతో న్యాయసమ్మతంగా పోరుకు దిగిన భారతప్రభుత్వాన్ని బలపరిచి పెట్టడమే అవుతుందని ఆ ప్రయత్నం విరమింపబడినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతము పరిహద్దు ప్రాంతాల ప్రజలలో అహింసాత్మక పరిఘటనశక్తి నింపాలి దిందాలని సర్వసేవా సంఘము పూనుకుంటుందట.

మద్యనిషేధం రద్దుకూడదు

మద్యనిషేధాన్ని రద్దుచేస్తే రక్షణ కృషి దెబ్బతింటుందే గాని అభివృద్ధి చెందలేదని శ్రీ మన్ మోహన్ చౌదరి ప్రస్తావించారు. చైనా దాడిపరిస్థితుల్లో మునుపటికన్నా యీనాడే మద్యనిషేధావశ్యకత మిక్కుటమంటూ ఆయన అందరూ మద్యసేవించడానికి పూనుకుంటే దేశాన్ని రక్షించడానికి పూనుకొనేదెవ్వరని ఆయన ప్రశ్నించారు.

శ్రీ మన్ మోహన్ చౌదరి వేళక్కడికి వచ్చారు. ఆయన కడప, తిరుపతి వెళ్లనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ శాసన వ్యవహారాలు

హైదరాబాద్, డిసెం 19

రూ. 50,000 అనుమతించిన మూలధనంగల ఒక ప్రయివేటు కంపెనీ 1962 నవంబర్ నెలలో రిజిస్టర్ చేయబడింది. ఒక కంపెనీ నిలిచియుండటం పూర్తి చేసినందున అ ప్రయివేటు కంపెనీపేరు రిజిస్టరునుండి కొట్టివేయబడింది. మరొక ప్రయివేటు కంపెనీ సొంతం రద్దుచేశారు.

వర్తమానం వివరాలు సమర్పించబడిన నెలలో నాలుగు ఫిర్యాదులు కోర్టులో దాఖలుచేయబడినాయి. రెండు పబ్లిక్ కంపెనీలు ఎన్ని వాటాలను అమ్మటానికి వీలుందో సూచించే ప్రకటనను రిజిస్ట్రారు ముందు దాఖలు చేయనందువల్ల వాటిమీద రెండు ఫిర్యాదులూ, మరొక కంపెనీ దాని డైరెక్టర్లమీద వారు ఆయవ్యయాల పట్టికను దాఖలుచేయనందుకు, డైరెక్టర్లలో వచ్చినమార్పును సూచించనందుకు రెండు ఫిర్యాదులూ కోర్టులో దాఖలుచేయబడినాయి.

చట్టం మూసివేసిన ప్రకారం పంపవలసిన పత్రాలను రిజిస్ట్రార్‌కు పంపనందున నాలుగుకంపెనీలు, వాటిడైరెక్టర్లపై దాఖలు చేయబడిన ఫిర్యాదులను కోర్టు నిర్ణయించింది. పై కేసులలో మొత్తం రూ. 540 జరిమానా విధించబడింది.

మేజర్ జనరల్ అమ్రిక్ సింగ్

ఢిల్లీసైనిక ప్రధాన కార్యాలయ కార్యదర్శిగా నియామకం

అంబాలా, డిసెం 19

పంజాబ్ హిమాచల్ ప్రాంతపుజనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ అమ్రిక్ సింగ్ న్యూఢిల్లీలోని ఆర్మీహెడ్ క్వార్టర్స్ సైనిక కార్యదర్శిగా నియమింపబడినారు.

జనరల్ అమ్రిక్ సింగ్ ఇంతకు ప్రతం ఇన్‌ఫాంట్రీ డివిజన్ కమాండర్‌గాను నేషనల్ కాడెట్ కోర్ డైరెక్టరుగాను పనిచేశారు.

తొలుత సిరిమావో పెకింగు ప్రయాణం

తరువాత ఢిల్లీకి వస్తారట

కొలంబో, డిసెం 19

కొలంబోలో పదవీ వేరవుయిన అరు రాజ్యాల ప్రతినిధులతో తీసుకొని సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే మొదట పెకింగ్‌కు వెళ్ళి తర్వాత ఢిల్లీకి వస్తుందట.

ఈనెల 60 తేదీ 81వ తేదీన సిరిమావో పెకింగ్‌కు వెళ్ళి అక్కడినుండి ఢిల్లీకి వెళ్ళగలరు.

జాతీయ రక్షణనిధి

ప్రత్యేక పోలీసు సంస్థ కానిస్టేబుల్ విరాళం

హైదరాబాద్, డిసెం 19

హైదరాబాద్‌లోని భారతప్రభుత్వ జిల్లేయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శాఖాపు ప్రత్యేక పోలీసు సంస్థకు చెందిన కానిస్టేబుల్ శ్రీ కె. వి. పోలయ్య జాతీయ రక్షణనిధికి తనకు వచ్చే రూ. 95 అ స్వల్పవేతనం నుంచి ప్రతినెలా పదమూడు రూపాయలు విరాళముగా ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. అత్యవసర పరిస్థితి ఉండేంతకాలం ప్రతినెలా ఈపదమూడురూపాయలు తనజీతంతోనే కట్టుకోవలసిందని ఆయన కోరాడు.

ప్రత్యేక పోలీసు సంస్థ తాలూకు ఇతర ఉద్యోగులు కూడా తమ జీతాలలో నుంచి కొంత మొత్తం జాతీయ రక్షణనిధికి విరాళముగా ఇస్తున్నారు.

కెన్నడీ మాక్మిలన్ సమావేశం

వాషింగ్టన్, డిసెం 19

నిన్న ప్రసిడెంట్ కెన్నడీ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ దాదాపు ఒకగంట సేపు సంప్రదించారు. వీరి సమావేశం వైట్‌హౌస్ లేక్లట్‌లో జరిగింది.

గోవా విమోచన దినోత్సవం

పాంజిమ్, డిసెం 18

గోవా విముక్తి తొలి వార్షికోత్సవం నిన్న మధ్యరాత్రి ప్రారంభమైంది. గోవా రాజధానియగు పాంజిమ్‌లో గంటసేపు పెద్ద దివిటీల ఊరేగింపు తీయబడింది. భారతమాతాకీ జై హైంద్ నినాదాలుమిన్నుముట్టినవి.

హాంకాంగ్‌లో ఉదయవ్యాధి గ్రస్తుల సంఖ్య

హాంకాంగ్, డిసెం 19

హాంకాంగ్ జనాభా 8,250,000. వీరిలో 70శేల మంది ఉదయవ్యాధితో బాధపడుతున్నారట.

శుభకృత్ సం॥ మార్గశిర బ॥ నవమి
రా 8-1 వాస్త రా 8-55
తె వ 5-58 ముంచి
(శాలివాహన శకము: 1884)
20-12-1962 గురువారము

"పాప మించుక దొడ రినపనియు నెట్టిఫలము గలిగిన వల దల్పఫల విధాయియైన పుణ్య మిశ్రిత కార్యమాచరించు నదిశివం బగు దాన నిహమ్మం బరము."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 డిసెంబరు 1962

గురువారము

నేపాల్ కొత్త రాజ్యాంగము

—(0)—

ఇటీవల నేపాల్ రాజు మహేంద్ర ప్రకటించిన కొత్త రాజ్యాంగ చట్టము నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక మైనదని చెప్పుటకు వీలు లేదు. పాకిస్తాన్‌లోవలె, ఇండోనీషియాలోవలె పరిమితమైన ప్రాతిపదిక ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టడము నేపాల్ రాజు మహేంద్ర ప్రధాన ఉద్దేశ్యము; కనీసము ఇండోనీషియా, పాకిస్తాన్‌లలో మాదిరిగా రాజకీయ పక్షాలు పనిచేయడానికి నామమాత్రమైన అవకాశాన్ని కలిగించినా బాగుండును. కాని రాజు మహేంద్ర ప్రకటించిన కొత్త రాజ్యాంగ చట్టము ప్రకారము నేపాల్‌లో రాజకీయ పక్షాలు ఉండడానికి గాని పనిచేయడానికి గాని వీలు లేదు. 1951వసంవత్సరమునుండి రెండు సంవత్సరాల క్రిందట రాజు మహేంద్ర రాజ్యాంగ చట్టమును రద్దు పరచేవరకు నేపాల్‌లో ప్రజాస్వామికవ్యవస్థ సంతృప్తికరముగ అమలు జరిగినది. రెండు సంవత్సరాలక్రిందట హఠాత్తుగా రాజు మహేంద్ర ప్రజాస్వామ్యాన్ని రద్దు చేసి సర్వాధికారాలను తన హస్తగతము చేసుకొనినాడు. ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు రాజు మహేంద్ర చూపిన అనేక కారణాలలో ముఖ్యమైనది నేపాలీయులకు రాజకీయ చైతన్యము లేదన్నది; ఈ కారణము మనకు చాల విచిత్రముగా కనుపించక తప్పదు. రాజరికపునిరంకుశత్వాన్ని పునరుద్ధరించ వలెనను తాపత్రయము తప్ప రాజు మహేంద్ర ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు మరొక కారణము లేదు. ఇది గడచిన రెండు సంవత్సరాల నిరంకుశ పరిపాలనలో స్పష్టముగా వెల్లడియైనది.

నేపాల్ మన దేశముతో చాల దగ్గరి సంబంధాలున్న పొరుగు దేశము గనుక అక్కడి ప్రజాస్వామ్య వ్యతిరేక పరిణామాలు భారతీయులకు బాధను కలిగించినవి. తనచర్యలకు సానుభూతిని ప్రకటించి తనను సంపూర్ణముగా బలపరచలేదను కోపముతో రాజు మహేంద్ర భారత దేశముయెడ విద్వేషపూరితమైన విధానాలను అవలంబించుట మొదలు పెట్టినాడు. ఈవిద్వేషపూరిత విధానాలకు తగినట్టు భారత వ్యతిరేకులే రాజు మహేంద్ర మంత్రి మండలిలో ఆధిక్యతను సంపాదించ గలిగినారు. అర్థములేని భారత వ్యతిరేకతతో, గుడ్డి విద్వేషముతో నేపాల్ రాజు మహేంద్ర, ఆయన సలహాదారులు కమ్యూనిస్టు చైనా సర్వపరిష్వంగములో యిరుక్కొనుట గూడ జరిగినది; బహుశః యీమధ్యకమ్యూనిస్టుచైనాతో స్నేహము ధృతరాష్ట్ర కౌగిలివంటిదని నేపాలు రాజుగారు, ఆయన సలహాదారులు కొద్దిగా గుర్తించియుండవచ్చును. మొత్తముమీద నేపాలు రాజు మహేంద్ర అవలంబించుచున్న విధానాలు ఆదేశపు ప్రజలకు సంతృప్తికరముగాలేవు. అందుచేతనే నేపాలు ప్రజలు తిరుగుబాటు చర్యలను జరుపుచున్నారు. ప్రజలలోని అసంతృప్తిని, ఆగ్రహాన్ని కొంతవరకైనా గమనించిన ఫలితముగానే యీ కొత్త రాజ్యాంగ చట్టము తయారయినది.

కొత్త రాజ్యాంగ చట్టము ప్రకారము ఒక విధమైన పంచాయతీ వ్యవస్థ యేర్పడగలదు. పరోక్షముగా వివిధ సంస్థలనుండి ప్రజలు యెన్నుకొనే నూటతొమ్మిదిమంది సభ్యులతో జాతీయపంచాయతిసమితి (పార్లమెంటు వంటిది) యేర్పాటు కాగలదు. ఈ జాతీయ పంచాయతీ సమితికి రాజు పదిహేను మంది సభ్యులను నామినేటు చేయుటతోబాటు అధ్యక్ష, ఉపాధ్యక్షులతో కూడిన మంత్రి మండలిని సైతము నియమించే అధికారము కలిగియుండగలదు. మంత్రి మండలి కేవలము సలహా మండలి వంటిది. జాతీయపంచాయతీసమితి శాసనాలునిజముగా శాసనాలుకావు; వాటికి రాజు ఆమోదముద్ర లభించితేనే అమలుజరుగగలవు. మంత్రిమండలిని తొలగించుటకును కొత్త చట్టములో అవకాశ మున్నది. కొత్త రాజ్యాంగ చట్టములో ఆశాపహమైనది ఒక్కటేఒకటి; అది ప్రాథమిక హక్కులకు సంబంధించినది. వాక్స్వాతంత్ర్యము, ప్రచారస్వాతంత్ర్యము, సభలు, సమావేశాలు జరుపుకొనే స్వేచ్ఛ రాజ్యాంగ చట్టములో ప్రాథమిక హక్కులుగా పేర్కొన బడినవి. ఈ మాత్రమునకైనా రాజుమహేంద్రను అభినందించక తప్పదు. రాజ్యాంగ చట్టములో గుర్తింపబడిన యీ ప్రాథమిక హక్కులను సద్వినియోగ పరచుకొన్నచో నేపాలుప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు మార్గమును సుగమము చేసుకొన్నవారు కాగలరు.

కేంద్ర కార్యక్రమ సలహా సంఘం

న్యూఢిల్లీ, డిసెం 19

బీహార్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ సత్యేంద్ర నారాయణ్ అగర్‌వాల్ మరొకాయిలోని అఖిలభారత రేడియో వర్తకుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. సి. ఇస్రానీని రేడియో సమాచార మంత్రిత్వశాఖ తాలూకు కేంద్ర కార్యక్రమ సలహా సంఘములో రెండేండ్ల పాటు సభ్యులుగా భారత ప్రభుత్వం నియమించింది.

ఆలిండియా రేడియో అనుసరించదగు విధానాన్ని రూపొందించడంలో రేడియో, సమాచార మంత్రిత్వశాఖకు సలహాలిస్తూ వుండడం ఈ సంఘం కర్తవ్యం.

నేడు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లోని బుర్గుమహాదేవ్ హాల్‌లో శ్రీ జి. హెచ్. నుబయ్య మృతికి సంతాపసభ జరుగుతుంది. డా॥ బుర్గులరామకృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

ఈనెల 18 వ తేదీన అసెంబ్లీ కమిటి హాల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి రక్షణ కమిటి సమావేశం లో ప్రసంగించారు.

నిర్బంధ సైనిక శిక్షణ పథకం

వచ్చే విద్యా సంవత్సరంనుండి అమలు

పైపూర్, డిసెం 19

వచ్చే విద్యా సంవత్సరంనుండి కళాశాలలు విశ్వవిద్యాలయాల విద్యార్థులకైనా నిర్బంధ సైనిక శిక్షణ పథకం ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా అమలుపరచబడుతుందని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ఇక్కడ తెలిపారు.

ఎన్. సి. సి. ర్యాలీలో మాట్లాడుతూ ఈ స్కీము క్రింద దాదాపు 8న్నర లక్షల విద్యార్థులకు సైనిక శిక్షణ లభించగలదని విద్యార్థులే జాతికి మూల స్థంభాలని వీరు అన్నారు; విద్యార్థులు దేశ రక్షణకైనైతికంగా మానసికంగా శారీరకంగా తయారు కావాలని కోరారు. ఈ సైనిక శిక్షణ పథకంనుండి విద్యార్థులు లాభం పొందాలని సలహా ఇచ్చారు వీరేంద్రసింగ్.

గోవా విమోచన ప్రథమ వార్షికోత్సవం

ప్రధాని నెహ్రూ సందేశం

పాంజిం, డిసెంబర్ 19

గోవా, డామన్, డయ్యాల విమోచన ప్రథమ వార్షికోత్సవ సందర్భాన ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గోవా లెఫ్టినెంట్ గవర్నరుకు తంతివార్తాద్వారా తన సందేశం పంపారు. ఈ విమోచన వార్షికోత్సవానికి మాము మొదట్లో హాజరు కాదలిచినప్పటికీ ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఢిల్లీప్రదేశి రాజధానికపోతున్నట్లు శ్రీ నెహ్రూ అన్నారు.

గోవా విషయంలో చేసుకొన్న నిర్ణయాలయందు ప్రస్తుత చిక్కుల మూలంగా ముందుకు సాగడానికి వీలులేకపోయిందని గోవా ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పువల్ల అక్కడ అనేక మంది ప్రజలకు కొంత అసౌకర్యం కలిగిఉన్న మాట నిజమే అయినా ఇది శాశ్వతమైన దశ మాత్రమే అని మనం నిర్మించబోతున్న నూతన ఆర్థిక వ్యవస్థవల్ల అక్కడి ప్రజలందరకూ ప్రయోజనం కలిగి తీరుతుందని శ్రీ నెహ్రూ తెలిపారు.

గోవాను విముక్తం చేయడంకోసం అష్టకష్టాలు పడిన సాహసవంతులైన స్త్రీ పురుషులు కృత నిశ్చయానికి, ధైర్య స్థైర్యాలకూ వరవడి పెట్టారనీ, నమ్మకద్రోహి అయిన పొరుగు దేశం మన ఉత్తర సరిహద్దులకు ముప్పు తెచ్చిపెట్టిన ఈ సమయ ఘడియలలో వీరి ధైర్య సాహసాలు మనకందరికీ ఉద్దీపన కలిగించాలనీ, గోవా, డామన్ డయ్యాల లెఫ్టినెంట్ గవర్నర్ విమోచన వార్షికోత్సవ సందర్భంగా ఉద్ఘాటించారు.

పాలేర్‌లో ఉద్యోగులరిక్రియేషన్ క్లబ్ యేర్పాటు

ఖమ్మం, డిసెం 19

పాలేర్ ఎస్టేట్ రిక్రియేషన్ క్లబ్‌కు స్థానిక బి. డి. ఓ. శ్రీ టి. విశ్వేశ్వరరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు పాలేర్ సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ యం. రాజారావు సంస్థ ఆశయాలను లక్ష్యాలను వివరించారు. ఈక్లబ్ 40 మంది సభ్యులతో ప్రారంభింపబడినది. క్లబ్ దినదినాభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని శ్రీ సత్యనారాయణరావు వ్యక్తం చేశారు. క్లబ్ కార్యదర్శి శ్రీ ఎస్. హరిబాబు వందన సమర్పణ చేశారు.

నల్లగొండ జిల్లాలో 'రాబీ' ఉత్పత్తి ఉద్యమం

నిర్వహించుటకు జిల్లా పరిషత్తు వ్యవసాయ స్థాయీ సంఘ నిర్ణయం

నల్లగొండ, డిసెం 19

నల్లగొండ జిల్లా పరిషత్తు వ్యవసాయ స్థాయీ సంఘ సభ్యులు నల్లగొండ కలెక్టర్ శ్రీ అల్లయార్ ఖాన్ అధ్యక్షతన ఇటీవల సమావేశమై జిల్లాలోని 160 గ్రామాలలో రాబీ ఆహారోత్పత్తి ఉద్యమం నిర్వహించుటకు నిశ్చయించారు. ప్రతి పంచాయతీ సమితిలోను ఛాన్యాంవంతి 10 గ్రామాలను యీ సందర్భంలో యెంపిక చేయటం జరిగింది. రాబీ ఉత్పత్తి ఉద్యమం నిర్వహణకు రు. 45 వేలు కేటాయించబడ్డాయి. ఈ మొత్తం స్వల్పకాలిక అప్పులు మొదలైన వాటికి వినియోగించబడుతుంది. 1962-63 లో నల్లగొండ జిల్లాకు కేటాయించబడ్డ 4800 టన్నుల రసాయనిక యెరువులలో 2,940 టన్నులు రాబీ ఉద్యమం సాగే కాలంలో రైతులకు సరఫరా చేయబడతాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి తెలిపారు. మేలిరకపు విత్తనాలు, ఫెర్టిలైజర్లు సరఫరా చేయుటకై 31 వ్యవసాయ గోదాములు ప్రారంభించబడుచున్నాయని ఆయన వెల్లడించారు.

ఉపాధ్యాయుల తొంగింపు చర్యలు

విరమించాలని శ్రీ వి. వి. రాఘవాచారి ప్రభృతుల విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబర్ 19

రాష్ట్ర శాసనమండలిలోని 6 గురు ఉపాధ్యాయప్రతినిధులు శ్రీయుతులు బి.వి. సుబ్బాశాస్త్రి, శ్రీరామమూర్తి వి. వి. రాఘవాచారి, సింగరాజు రామకృష్ణయ్య, కూర్మాచార్యులు, సి. యం. లక్ష్మయ్య ప్రభృతులు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఉపాధ్యాయుల తొలగింపు చర్యలు నిలుపుదల చేయాలని, తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలుపరతీసుకోబడ్డ నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం సరిగా ఘాటుగా అమలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినది. మూడు నాలుగు వంచవర్ష ప్రణాళికలు పూర్తి అయ్యేసరికి 6-11 యేండ్ల మధ్యవయస్సుగల బాలబాలికలు నిర్బంధంగా బడికి వెళ్లి చదువుకొనుటకయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన యే ప్రయత్నాలు ప్రకటనలో ప్రస్తావించబడిన వర్తమాన ప్రణాళిక పూర్తి అయ్యేసరికి పై వయస్సుగల బాల బాలికలలో 60 వంతులు బడికెళ్ళగలరన్న ఆశాభావం వ్యక్తం చేయబడినది. నిర్బంధప్రాథమిక విద్యాపథకం అమలు జరుపుటకై మంజూరు చేయబడ్డ ఉపాధ్యాయుల్లో 8200 మందిని యీ యేడాదినియమించటం జరిగినదని పొదుపు చర్యల దృష్ట్యా వీరిలో సగం మందికి ఉద్యోగాలనుంచి తొలగించడానికై ఉత్తర్వులు యివ్వబడుతున్నాయని యీ కార్యక్రమం ప్రారంభమైనటు సంయుక్త ప్రకటనలో తెలుపబడినది. తొలగింపు ఉత్తర్వుల వల్ల యేర్పడ్డ పరిస్థితులు తలెత్తిన సమస్యలుదానిలో వివరించబడినవి.

భారతదేశంలోని చైనీయులు

హింసింప బడుతున్నారని చైనా ప్రభుత్వ ఆక్షేపణ

పెకింగ్, డిసెం 19

భారత ప్రభుత్వం తమ దేశంలోని చైనీయులపై కక్ష సాధించుకుంటున్నదని అందువల్ల వారిని స్వదేశానికి తిరుగుప్రయాణానికి వారిని పంపడానికి నిర్ధమేనని చైనా ప్రభుత్వము నేడు భారత ప్రభుత్వానికి ఒక పత్రము పంపింది.

గత రాత్రి విడుదల చేయబడిన చైనా ప్రభుత్వ నోట్ ఈ ఈ వారాలు యెప్పుడు పంపబడేవి వాని వివరాలు మాత్రము వెల్లడిచేయబడలేదు. తీవ్రమైన ఆక్షేపణ రూపములో ఉన్న యీ పత్రము లో అధిక సంఖ్యలో భారత ప్రభుత్వం చైనీయుల నిర్బంధించి చైనాపై ఒత్తిడి తేదలుస్తున్నదని ఆరోపించబడింది.

ఇనుము, ఉక్కు పరిశ్రమ

హైదరాబాద్, డిసెం 19

పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అమలుజరపడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇనుము, ఉక్కు పరిశ్రమను 1962 డిసెంబరు 20 వ తేదీనుండి అరువెలలపాటు ప్రజోపయోగ పరిశ్రమగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది,

పొరుగు దేశాలతో స్నేహ సంబంధాల ఆవశ్యకత

అలహాబాద్, డిసెం 19

పొరుగు దేశాలతో ముఖ్యంగా పాకిస్తాన్ నేపాల్‌లతో స్నేహ సంబంధాలు అభివృద్ధిపరచుకోవాలని జమ్మూ కాశ్మీర్ సర్దారెరియాసత్ కరన్ సింగ్ తెలిపారు.

జాతీయ రక్షణపై మూడురోజుల విద్యార్థి సదస్సుకు సర్దారెరియాసత్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

భారత విశ్వవిద్యాలయ విద్యార్థుల జాతీయ సమితి ఏర్పాటుచేసిన ఈ సదస్సుకు ముప్పది విశ్వవిద్యాలయాలు తొంబది డిగ్రీ కళాశాలల ప్రతినిధులు హాజరవుతున్నారు. పలు విదేశీ విద్యార్థులు గూడ పరిశీలకులుగా ఇందు పాల్గొంటున్నారు.

సర్దారెరియాసత్ తమ ప్రసంగంలో పొరుగు దేశాలతో స్నేహ సంబంధాల పెంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాను నేపాల్‌తో సౌహార్దాన్ని వాంఛిస్తున్నామని చెప్పారు. ఈ దేశాలతో దౌత్య సంబంధాల అభివృద్ధికోసం వాల్సి ఉన్నదన్నారు.

ఇండియాలోని చైనీయులప్రయోజనాలు

పరిరక్షింపబడుతాయని ఫార్మోసాకు హామీ లభించినదట

తైపై, డిసెంబర్ 19

తమదేశంలోని చైనీయులప్రయోజనాలు పరిరక్షింపబడగలవని భారత ప్రభుత్వం హామీ ఇచ్చినటుల కోమింటాంగ్ చైనా సముద్రేతర వ్యవహారాల కమిషన్ చైర్‌మెన్ లియోనిన్ తెలిపారు.

కోమింటాంగ్ చైనా భారత దేశముతో దౌత్యసంబంధాలు లేవు. అందువల్ల మూడవపార్టీ అనగా యునైటెడ్ స్టేట్సుద్వారా ఇండియా ప్రభుత్వము ఇట్టి హామీని ఇచ్చిఉండవచ్చని భావింపబడుతున్నది.

ఇండియాకు యు.ఎస్ సహాయం

ఇప్పటివరకు రు. 2173 కోట్లు

న్యూఢిల్లీ, డిసెం 19

ఆర్థికాభివృద్ధికై భారత దేశానికి యు.ఎస్. ఇచ్చిన సహాయం ఇప్పటి వరకు రు. 2173.2 కోట్లకు చేరుకున్నది. ఇందులో రు. 1099 కోట్లు ఋణాల రూపములో ఉన్నవి. వీనిని రూపాయలలో తిరిగి చెల్లించ వలెను. రూ. 223 కోట్ల ఋణాల 40 సంవత్సరాల లోగా డాలర్‌లలో చెల్లించాలి. వీనిపై వడ్డీ ఉండదు కాని ముప్పాతికాతం సర్వీస్ చార్జిఉంటుంది. రు. 880 కోట్లు గ్రాంట్ల రూపములో భారత దేశానికి ఇవ్వబడినది. రూపాయలలో చెల్లింపబడే ఋణాలడబ్బును ఆర్థికాభివృద్ధికై తిరిగి ఋణాలుగా మార్చుకోవచ్చును.

వివిధరంగాలలో భారతదేశ అభివృద్ధికి యునైటెడ్ స్టేట్స్ ఋణాలను యిచ్చింది.

యమన్‌లోని ఈజిప్టు సైన్యాల ఉపసంహరణ

జోర్డాన్, సౌదీ అరేబియాలకు కెయిరో ప్రతిపాదన

కెయిరో, డిసెం 19

యమన్ భూభాగంపై జోర్డాన్ మరియు సౌదీ అరేబియా సైనికులు దురాక్రమణను మానుకుంటే తాము క్రమంగా తన సైన్యాల ఉపసంహరించుకుంటానని ఈజిప్టుప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది.

ఈజిప్టు సమాచార మరియు జాతీయ వ్యవహారాల మంత్రి అబ్దుల్ ఖాదర్ హాతిమ్ ఈ ప్రకటన చేశాడు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి నిన్న అమంగల్‌కు వెళ్ళారు. కల్యకుర్తి, అచ్చంపేట, జాగర్ కర్నూలలో కూడా పర్యటించి రేపు హైద్రాబాదుకు తిరిగివస్తారు. మళ్ళీ డిసెంబరు 28 వ తేదీ సాయం 6-45 గంటలకు విజయవాడకు రైలుదేరి వెళ్ళారు. జనగాం, కురమవల్లి, చెడియత్‌లలో పర్యటించి డిసెంబరు 28 వ తేదీన హైద్రాబాదుకు తిరిగివస్తారు.

భారత దేశానికి యు.ఎస్. సహాయం

పాకిస్థాన్‌తో సంబంధాల బాగుపరచు కోవడమనే లంకె ఉండవచ్చు

బొంబాయి, డిసెం 19

చైనా కమ్యూనిజాన్ని ఎదుర్కొనుటకై భారత దేశానికి యునైటెడ్ స్టేట్స్ భారీగా సహాయాన్ని ఇవ్వగలదనుటలో సందేహము లేదు. అయితే ఇటీవల ఏర్పడినట్టి అత్యవసర పరిస్థితి విస్తృతంలేనందున పాకిస్థాన్‌తో మన సంబంధాలను అభివృద్ధిపరచుకోవడం పై యు.ఎస్. ఇచ్చే సహాయ ప్రమాణము ఆధారపడి ఉండగలదని తలచవచ్చునని రిజర్వుబ్యాంకాఫ్ ఇండియా మాజీ గవర్నర్ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ నిన్న అభిప్రాయ పడినారు.

వీరు ఇక్కడి రక్షణఇబ్బందులలోని ఆర్థికాంశాలపై ప్రసంగిస్తూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

యుగోస్లావ్ ఉపాధ్యక్షుని రాజఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, డిసెం 19

యుగోస్లావ్ ఉపాధ్యాయుడు ఎడ్వర్డు కార్డెలు ఆతని బృందం నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్లి గాంధీమహాత్ముని సమాధికై పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు. వీరు తదనంతర హుమాయూన్ గోరీ, కుతుబ్ మీనార్‌లకు వెళ్ళి అచారిత్రక స్థలాలు దర్శించారు.

సిమెంటు కంట్రోలు ఉత్తరువు

దర్యాప్తు అధికారులు

హైదరాబాద్, డిసెం 19

ప్రాథమిక స్థాయిలో సిమెంటుపై పూర్తి కంట్రోలును విధించినందుకు, కొన్ని ప్రాంతాలలో కొంతమంది అమ్మకములదారులు బ్లాక్ మార్కెట్, పరిమితులను కత్తి చెయ్యడంవంటి అక్రమ చర్యలకు పూనుకుంటున్నందువల్ల, 1962 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సిమెంటు కంట్రోలు ఉత్తరువులోని 18 వ నిబంధనక్రింద రెవిన్యూశాఖలోని శాసిల్దారు హోదాగల అధికారులకూ, కంట్రోలు పరుకుల డైరెక్టరు కార్యాలయంలోని అసిస్టెంటు డైరెక్టరుకూ అధికారాన్ని దత్తము చేస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

అందువల్ల ఆ ఉత్తరువులోని 19వ క్లాజుక్రింద దానిలో తెలిపిన విధంగా ఎంటి దర్యాప్తు మొదలైన అధికారాలు దిగువ అధికారులకు ఇవ్వబడ్డాయి.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిహద్దులలో:—

1. అసిస్టెంటు డైరెక్టరు (కంట్రోలు పరుకుల డైరెక్టరు కార్యాలయం) తక్కు.

2. అసిస్టెంటు డైరెక్టరు, (కంట్రోలు పరుకుల డైరెక్టరు కార్యాలయం) ప్రధాన కార్యస్థానం.

3. కంట్రోలు పరుకుల డైరెక్టరు కార్యాలయంలో నియమింపబడే ఏ ఇతర అసిస్టెంటు డైరెక్టరయినా.

హైదరాబాదు కార్పొరేషన్ పరిహద్దులు మినహా అన్నిజిల్లాలలో:—

1. జాయింట్ కలెక్టర్లతో సహా ఆయా జిల్లాలలోని కలెక్టర్లు, కలెక్టర్ల గెజెటెడ్ హోదాగల పర్సనల్ అసిస్టెంట్లు.

2. ఆయా సబ్‌డివిజన్‌లలో గల డిప్యూటీ కలెక్టర్లు, లేక రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, అసిస్టెంటు కలెక్టర్లు, సబ్-కలెక్టర్లు.

3. ఆయా తాలూకాలలోనిగాని, సబ్ తాలూకాలలోగాని సబ్-తాలూకా పనిని స్వయంగాచూసే డిప్యూటీ తాసిల్దార్లతో సహా తాసిల్దార్లు.

బారాకార్ పట్టణంలో కొంత భాగం క్రుంగిపోవుట

అసన్‌సోల్, డిసెం 19

బుర్ద్వాన్ జిల్లాలోని ప్రధాన కారి కేంద్రంలో భాగమగు బారాకార్ పట్టణంలోని కొంత భాగం క్రుంగిపోవడము వలన ఒక ట్యూబ్ ఫ్యాక్టరీకి నష్టము కలిగింది.

బ్యూనీ విప్లవ సేనాని పట్టుబడి

బ్రూనై, డిసెం 19

సేరియా ప్రాంతంలో విప్లవదళాల కమాండర్ మొయిన్‌బిన్ అహ్మద్ ను బ్రిటిష్ సైనికులు సేరుపట్టుకున్నారు

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 21 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తి రంజని: స్వామి తిరుదాస్ కీర్తనలు, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గము, 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: కాగజ్‌నగర్, 7-45 ఎస్.వి. పాటక్ కర్: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 గోపరీడు షేక్ హుస్సేన్, బృందం; వాదస్వరం 9-00 విశేష సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలకు, (విజయవాడ నుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మిక కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే). 1-00 శ్రీ సంసార్ (హిందీ), 1-50 ఎస్.వి. పాటక్ కర్: వయొలిన్, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వివ తె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ వి వరె, 2-30 విశేష సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ లోకగీతము, 7-00 తె-వా, 7-15 గాంధీ వధ (ఉర్దూ), 7-30 వార్తకటనలు, 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వాతిక (విజయవాడ నుండి రిలే), 9-45 వాటిక (ఉర్దూ), 10-15 ఎస్.వి. పాటక్ కర్: వయొలిన్, 10-35 వాతావరణ సూచన, విశేష సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె, 7-45 విశేష సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వరె, 9-00 విశేష సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వరె, 12-10 షేక్ హుస్సేన్; క్లారినెట్, 12-30 హైదరాబాద్ ఎ వరె, 1-00 ఆర్. స్వామినాథన్, 1-30 హైద్రాబాద్ వరె, 2-00 వాతావరణ సూచన, ఆర్. స్వామినాథన్, 2-30 విశేష సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వరె, 9-00 ఆం-వా, 9-15 నీహారిక: వాద్య చిత్రం: సమర్పణ: విజయ విద్యానులు, 9-30 హైదరాబాదు ఎ వరె, 9-45 గోపరీడు షేక్ హుస్సేన్, బృందం: వాదస్వరం, 10-35 వాతావరణ సూచన, విశేష సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, తిరుప్పావై: ఎమ్. బాల మురళీ కృష్ణ, పద్మావతి: ఎస్. గోపాలరత్నం, 6-35 విశేష తరంగిణి, 6-45 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీమార్గము, 7-30 విజయగీతి శాంతమ్మ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హైద్రాబాద్ వరె, 9-00 విశేష సమాప్తి.

భారతదేశ పత్రికల దేశభక్తి, వాస్తవిక సమాచార ప్రకటన

సమాచార మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రశంస

బొంబాయి, డిసెంబర్ 19

భారతదేశంపై చైనా దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిలో దేశంలోని పత్రికలు భారత ప్రభుత్వానికి హృదయపూర్వకమైన మద్దతునిస్తూ అఖిలభారత వార్తా పత్రికల సంపాదకుల సంఘం కార్యాలయాలకు స్థాయీ సంఘం తీర్మానం అమోదించినందుకు తామెంతో సంతోషిస్తున్నామని కేంద్ర సమాచార రేడియో మంత్రి డాక్టర్ కె.వి. గోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రచురించే వార్తల విషయంలో పత్రికలకు క్రమశిక్షణను యుక్తాయుక్త వివేకమును ప్రదర్శించాలని ఆ సంఘం పత్రికలు విజ్ఞప్తి చేసినందుకు కూడా డాక్టర్ గోపాలరెడ్డి హర్షాన్ని ప్రకటించారు.

దేశభక్తి విషయంలోనూ, వాస్తవిక వార్తలను ప్రచురించడంలోనూ భారతదేశంలోని పత్రికలను చూచి గర్వపడుతున్నానని రాష్ట్రాంగం పర్యవేక్షించిన శాఖ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని వినియోగించుకుంటూనే భారతీయ పత్రికలు వివేకంతో వ్యవహరిస్తున్నాయని ఆయన శ్లాఘించారు.

ఆ సంఘం పేర్కొన్నట్లు-ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో-చైనావారికి సహాయపడే లేక జాతీయ కృషికి, ప్రజల ధైర్య సాహసాలను పరీక్షించగా గాని ప్రత్యక్షంగా గాని భంగపరిచే విషయాలు పత్రికలలో రాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత సమయంలో సంపాదకులు తమ రచనలను తామే సెన్సార్ చేసుకుంటూ వుండాలని, ఆత్మ నిగ్రహం ప్రస్తుత తరుణంలో అతి ముఖ్యమని, దానిని కోల్పోయినప్పుడు అరోపాణమ సవరించడానికి యంత్రాంగం అవసరమన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికి ఢిల్లీలో ఒక కేంద్ర పత్రికా సలహా సంఘాన్ని వెలకొల్పడానికి అ. భా. సంపాదకుల సంఘం అధ్యక్షుడు నిర్ణయించారని, యీ అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికి సలహా సంఘం సభ్యులు సిద్ధంగా వుండగలరని డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు.

రాష్ట్ర పత్రికల సలహా సంఘాలను వెలకొల్పడానికి అ. భా. సంపాదకుల సంఘం చర్యలు తీసుకుంటున్నదని, ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు అ విధంగా సలహా యిచ్చామన్నారు.

పత్రికల సలహా సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యివ్వడంతోపాటు, సత్ప్రవర్తనా నిబంధనావళిని రూపొందించగలదని, యీ అత్యవసర పరిస్థితిలో సంపాదకులు ఆ నియమావళిని పాటించగలరని ఆశిస్తున్నామని డాక్టర్ గోపాలరెడ్డి చెప్పారు.

కేరళ ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, డిసెం 19

కేరళ ముఖ్యమంత్రి ఆర్. శంకర్ నిన్న ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలిశారు.

ఎస్.ఆర్.ఆర్.సి.వి.ఆర్ గవర్నమెంటు కాలేజి రజతోత్సవాలు

విజయవాడ, డిసెం 19

విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్. సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల రజతోత్సవములు డిసెంబరు 28 నుంచి 29 వరకు జరుగుతాయి.

రజతోత్సవం మొదటిరోజు సభను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖమంత్రి గౌ॥ శ్రీ రాజాయార్లగడ్డ శివరామ ప్రసాద్ సభకు అధ్యక్షత వహిస్తారు.

ఆచార్యశాఖమంత్రి గౌ॥ఎం.ఆర్. అప్పారావు రాష్ట్రమంత్రి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి ఈ కార్యక్రమాలకు హాజరు కాగలరని తెలుస్తున్నది.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వయొలిన్, 1-50 భజన్, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, విశేష సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తకటనలు, 7-45 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-15 ప్రియాగ లక్ష్మి శాంతమ్మ, 9-30 జాగ్దాను నాటిక-రచన: తిరుకూరి సత్య నారాయణ రావు, 9-45 వయొలిన్, 10-35 వాతావరణ సూచన, విశేష సమాప్తి.

అత్యవసర కమిషన్ హోదాలు

అసంఖ్యాకంగా అభ్యర్థులు

న్యూఢిల్లీ, డిసెం 19

అదివారంనాడు ఉదయం కాలేజి విద్యార్థులను ఆటస్థలాలలోగాని, కాఫీ హోటళ్ళలోగాని చూడటం సామాన్యముగా జరిగేదని. అయితే వారు సైనిక శిక్షణ కార్యాలయము, ఉప ప్రాంతం, బ్రిగేడ్ హెడ్ క్వార్టర్స్ ముందు గుంపుగుంపులుగా గుమిగూడి, సాయుధ బలాలలో వేర్వేరు విభాగాలలో పనిచేయటాన్ని గూర్చి చర్చించుకుంటూ, నోటీసు బోర్డులపై అంటించబడిన అత్యవసర కమిషన్ హోదాలకు సంబంధించిన పరతులు నిబంధనలుగల అచ్చుపత్రాలను జాగ్రత్తగా చదువుతుండటం చూచినపుడు ఆశ్చర్యము కలగక మానదు

ఇంతకాలంగా కళాశాలలలో తాము నేర్చుకున్న విజ్ఞానం చైనా దండయాత్రను తిప్పికొట్టడానికి తగినంతగా సంపూర్ణమయిందికాదని గ్రహించి మాతృభూమిని కాపాడి రాష్ట్ర మణదారులను తరిమివేయడానికి తగిన అనుభవాన్ని సామర్థ్యాన్ని సంపాదించడానికి వారు ఆతురత చెందుతున్నట్లు కనిపిస్తుంది. వారు అనేక పుస్తకాలు చదివి వుండవచ్చు. యుద్ధ సిద్ధాంతాలను గురించి చర్చించటానికి వారికి యిప్పుడు వ్యవధిలేదు. ఈ విజ్ఞానాన్నంతా అనుభవంలో పెట్టటానికి కాలవ్యవధి అయిపోయిందని, పుస్తకాలస్థానే తుపాకులను చేతధరించవలసిన సమయం, పండితుడు సైనికుడు కావలసిన సమయం వచ్చిందని వారు గుర్తించారు. నాయకత్వ లక్షణం, సమిక్షణ, దేశభక్తి, ఆత్మ గౌరవం, సహనం, యుద్ధ నిర్వహణా పంచిధానం, సాహసికత్వం మొదలయినగొప్ప గుణాలను వారు అలవర చుకోవాలి.

సైనిక శిక్షణనుగూడా దాని స్వంత నిబంధనలు, సిద్ధాంతాలు వున్నప్పటికి అది అనుభవ పూర్వకమయిన విద్య కమిషన్డ్ ఆఫీసర్ తనకెదురవుతున్న పరిస్థితిని అవగాహన చేసుకొని, యోచించి ఆ సమస్యను పరిష్కరించాలి; తద నిర్ణయం చక్కగా అమలు జరిగేట్లు చూడాలి. అట్టి శిక్షణలు ఉపన్యాసాలు పుస్తకపఠనంతో సరిపోవు; యుద్ధరంగంలో సైనికులతో గాని, మ్యాపుల సహాయంతో యింటి వద్దగాని "సమస్యా పరిష్కారపద్ధతిన" అభివృద్ధి పరచుకోవలసినవే. దేశము నలుమూలలనుండి వచ్చిన వేలాది దరఖాస్తుల నుండి అత్యవసర ఎన్నిక సంఘాలు భవిష్యత్ సైనిక ఆఫీసర్లను ఎన్నిక చేయడములో నిమగ్నమయి వున్నాయి.

దురాక్రమణదారులను తరిమివేయాలనే ఉత్సాహము దేశములో పెల్లుబికిపోతున్నది. ఈ ఉత్సాహంతో చాలామంది సమర్థులయినవారు సైన్యములో ప్రవేశించటాని కిముందు కొచ్చారు. శాంతి కాలములో వీరు సామాన్యంగా వేరువృత్తులకు అనువరించి వుండేవారే. అయితే యుద్ధ కృషికి సహాయం చేయాలనే దృఢధరంలో వారు మనస్సు మార్చుకొని సాయుధబలాలలో చేరుతున్నారు. విద్యార్థులు దృఢధరంలో కనిపించే ఈ పరివర్తన సామాన్య ప్రజానీకపు మనోభావముతో కలిగిన మార్పును సూచిస్తుంది. చైనావారిని తరిమిగొట్టేందుకు సంసిద్ధులవటానికయి ఢిల్లీలో రాజ్ ఘాట్ వద్ద వరిలు, కావన సత్యులు, ఒకరితో నొకరు పోటీపడుతు, ఉత్సాహముతో రైఫిల్ శిక్షణ పొందుతున్నారు.

సైన్స్ ఉపాధ్యాయుల సమావేశం

కేంద్ర మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాదు, డిసెం 19

1962 డిసెంబరు 26, 27, 28వ తేదీలలో జేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్ పాఠశాలలో తమ 7వ. వార్షిక సమావేశాన్ని జరపాలని అఖిలభారత సైన్సు ఉపాధ్యాయుల సంఘం ప్రతిపాదించింది. కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, 1962 డిసెంబరు 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు యీ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సందర్భంగా ఇక్కడ సైన్సు ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తున్నారు. 1962 డిసెంబరు 27, 28 తేదీలలో ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకూ, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనాన్ని చూడవచ్చు. ప్రదర్శనానికి ప్రవేశరుసుంలేదు. ఆధునిక శాస్త్రీయ పరికరాలు మొదలయిన వాటిని ఇందులో ప్రదర్శిస్తారు. ఉపాధ్యాయులుగాని, విద్యార్థులుగాని, విద్యార్థుల బృందంగానీ ప్రదర్శించిన ఉత్తమ ప్రదర్శనానికు బహుమతులు కూడా ఇస్తారు జాతీయ రక్షణ నిధికి సహాయంగా యీ సందర్భంలో ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

జాతీయ రక్షణ నిధికి ఇతోధిక విరాళాలు

హైదరాబాదు, డిసెం 19

1962 డిసెంబరు 15వ తేదీన "గ్రీన్ లాండ్"లో ముఖ్యమంత్రికి దిగువ విరాళాలు అందాయి:-

అంబలగూడెం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నిబ్బంది, విద్యార్థులు రు. 37.80, శ్రీ ఎస్. జగన్నాథన్, వాల్తేరు, రు. 5.00, సబ్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, అంబాజీపేట రు. 17.50, మురళీ పబ్లిసిస్ నిబ్బంది, కరీంనగర్ రు. 5.00, శ్రీ బల్లిన సత్తెయ్య, పోతవరం, కోయగూడెం, రు. 20.00, గ్రామాధికారులు, చేకి, రు. 7.72, తోటవారిపాలెం స్పెషల్ పంచాయితీ సమితి ఎలిమెంటరీ పాఠశాల నిబ్బంది, విద్యార్థులు, రు. 11.00, గంటరావువల్లి కేంద్రము ఉపాధ్యాయులు, మహబూబ్ నగరం రు. 9.00, గిద్దలూరు జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులు, రు. 12.00, ఉపాధ్యాయుల సంఘం, ఉపాధ్యాయులు, తిమ్మ సముద్రం, రు. 42.47, సి.ఐ.జి. మిషన్ చర్చి, హిందూపురం, రు. 101.00, శ్రీ వి. నాగేంద్ర, ఎక్కూరు, రు. 8.00, శ్రీ ఎం.వి. కృష్ణయ్య, గూడూరు రు. 6.00 శ్రీ జి.వి. సుధాకర్, హైదరాబాదు, రు. 150.00, శ్రీమతి రామచంద్రారెడ్డి, జేగంపేట, రెండు బంగారు గొలుసులు, రెండు బంగారు గాజులు శ్రీమతి రత్నమ్మరెడ్డి, ఎం.ఎల్.ఎ. మేదక్, ఒక బంగారుగాజు. ఆంధ్రా బ్యాంక్, హైదరాబాదు, రు. 25,000 హిందుస్థాన్ ఐడియల్ ఫిమా కంపెనీ, హైద్రాబాదు, రు. 2,888.00.

రోలుగుంట పంచాయితీలో ఇంతవరకు రు 4,000లు రొక్కం, 80 గ్రాముల బంగారు ఆభరణాలు విరాళంగా సేకరించారు.

సర్వే, సెటిల్మెంటు పనులలో తప్పులు

దరఖాస్తుల స్వీకరణ కాలపరిమితి మరికొంత పొడిగింపు

హైదరాబాదు, డిసెం 19

1948వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) ఎస్టేట్ల (రద్దు, రైతువారీగా మార్పిడి) చట్టం క్రింద తెలిపిన ఎస్టేట్లలో చేపట్టబడిన సర్వే సెటిల్మెంటు పనులలో తప్పులు వచ్చినట్లు పరిక్షత్ దృష్టికి తేలడినందున వాటిని పరిక్షించడానికయి 31-5-1963వ తేదీన ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనచేసింది. పట్టాలకి గురియైన రైతులుతమసర్వే, సెటిల్మెంటులలో వచ్చిన తప్పులను వాటివివరణలోపాయాలను స్పష్టంగా తెలుపుతూ తమ దరఖాస్తులను తమ ప్రాంతానికి చెందిన అసిస్టెంట్ సెటిల్మెంటుఅధికారికిఅందజేయవలసిందిగా ప్రభుత్వం ఆ పత్రికా ప్రకటనలో తెలిపింది. ఆ తర్వాత 15-6-1962వ తేదీన వెలువడిన మరొకపత్రికా ప్రకటనలో సదరు దరఖాస్తులు అసిస్టెంటు సెటిల్మెంటు అధికారులకు 1963 డిసెంబరు 15వ తేదీలోగా చేరాలని ప్రకటించింది.

తమ సాధక బాధకాలను తమకు ఇచ్చిన స్వల్పవ్యవధిలోపల ప్రభుత్వానికి తెలపడానికి రైతులు తగిన స్థితిలో లేరని, అ కాలపరిమితిని ఇంకా పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వద్దకు కొన్ని ప్రతినిధివర్గాలు వచ్చాయి.

వాస్తవమైన సాధక బాధకాలున్న రైతులు తమ కష్టాలను తెలుపుతూ దానికి తగిన వ్యవధి కల్పించేదృష్టితో అసిస్టెంటు సెటిల్మెంటు అధికారికి రైతులు దరఖాస్తులను పంపే ఆఖరు తేదీని 1963 జనవరి 31వ తేదీ వరకూ పొడిగిస్తూ ప్రభుత్వం ప్రకటించింది. ఆ తేదీ తర్వాతవచ్చే ఎట్టి విజ్ఞప్తులనూ స్వీకరించడం జరగదు.

గంగా లోయలో చమురు నిమిత్తం అన్వేషణ

ఇటలీ సంస్థతో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెం 19

గంగా లోయలో డ్రిల్లింగ్ జరిపే నిమిత్తం భారతప్రభుత్వ చమురు, సహజవాయు కమిషన్‌కు, ఇటలీకి చెందిన ఇ. ఎన్. ఐ. సంస్థకూ కుదిరిన ఒప్పందంపై ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ప్రాజెక్టుకు అయ్యేఖర్చు విదేశీ మారక ద్రవ్యం ఎనరులతో సహా సుమారు రూ. 8 కోట్లు ఉంటుందని అంచనా.

ఇంతకుముందు ఇ. ఎన్. ఐ. సంస్థ 1961 ఆగస్టులో సంతకాలు జరిగిన ఒక ఒప్పందంకింద వివిధ పెట్రోలియమ్ ప్రాజెక్టుల నిమిత్తం భారతప్రభుత్వానికి రూ. 48 కోట్ల వరకు సొమ్ము అడ్వాన్సు చేయడానికి అంగీకరించినది. చమురు అన్వేషణ నిమిత్తము రూ. 3 కోట్ల మొత్తం కేటాయించబడింది. చమురు అన్వేషణ కొరకు ఈ సంస్థ ఇవ్వదలచిన అప్పులో సగం సొమ్ము ప్రస్తుతపు ఒప్పందం మూలముగా లభిస్తుంది.

వట్టిమాటలతో లాభంలేదు ప్రతిఒక్కరు నడుము కట్టాలి

మాజీ సైనికప్రధానాధికారి జనరల్ కరియప్ప హెచ్చరిక

లక్నో, డిసెం 19

ఇండియా, నేపాల్, భూటాన్, సిక్కిం, పాకిస్తాన్, సయాం, సిలోన్ లలో ఆగ్నేయ ఆసియా దేశాల ఫెడరేషన్‌ను ఏర్పరచాలని భారత సైనిక ప్రధానాధికారి జనరల్ కె.ఎం. కరియప్ప ఒకమానవ చేతులు ఇట్టి ఫెడరేషన్ స్థాపనవల్ల చైనా కమ్యూనిజంబారినుండి ప్రపంచాన్ని రక్షించవచ్చన్నారు వీరు.

నిన్న ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ జనరల్ కరియప్ప వట్టి మాటలతో చైనాపెనక్కుపోదని అన్నారు మన భూభాగం నుండి చైనాను వెనక్కు తరుమాలని పరస్పర భద్రతకు ప్రజాస్వామ్య రక్షణకు ఇండియా పాకిస్తాన్‌లు ఒకటికావాలని కోరారు. "ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో మనయాత్న వృథాచేయరాదు. ప్రతి ఒక్కరు కష్టించవలసిన ఉత్పత్తిని పెంచాలి. ప్రతిఒక కళాశాలలో నిర్బంధ ఎన్.సి.సి. రైఫిల్ శిక్షణ ఇవ్వాలి" అని వీరు తెలిపారు.

ఇదే సమావేశంలో ప్రసంగించిన జనసంఘ నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఎం.పి. ఇండియా-చైనా సరిహద్దువివాదం శేషయినది శాంతి యుద్ధవిరమణను ప్రకటించిన చైనా పూర్తిగా భారతభూభాగాన్ని ఖాళీ చేసి వెళ్ళాలని అప్పుడే సంప్రదింపులు ప్రారంభించవచ్చని సూచించారు.

డిసెంబర్ 21న నల్లాలు బంద్

నగర వాటర్ వర్క్సు శాఖ ప్రకటన

హైదరాబాద్, డిసెం 19

సైఫాబాదు పంపూర్ వాడీలోని నల్లా మెయిన్ లైన్‌కు మరమ్మతులు చేయుటకై (నగర) వాటర్ వర్క్సు శాఖ నిశ్చయించింది. ఈ కారణాన యీనెల 21వ తేదీన పగలు 9 గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు యీ క్రింది ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలుపుదల చేయబడుతుంది. మంచినీటి సరఫరా లేనిసమయంలో వాడకానికి నీరు నిలువచేయమని ఆయా ప్రాంతీయులకు వాటర్ వర్క్సు శాఖ సలహా యిచ్చింది. ఈ నెల 21న, నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు యివి. సికింద్రాబాదు మున్సిపల్ ప్రాంతం, కంటోన్మెంటు, ఉస్మానియా యూనివర్సిటి, సికింద్రాబాదులోని సెంట్రల్ రైల్వేప్రాంతం, కవాడిగూడా, బోలక్‌పూర్, ముషీరాబాదు, కాచారం, ఆర్.టి.సి. ఎ.ఎ. ప్రాంతం, తిమిస్తానపూర్, అజామాబాద్, పారిశ్రామిక ప్రాంతం, చిక్కడపల్లి, విద్యానగర్ అడిక్‌మెంట్, నల్లకుంట, వాకర్ స్ట్రీట్, చిలకలగూడా, నీరాఫల్ మండి, ఉప్పల్ రోడ్డులోని న్యూట్రిషన్ రిసెర్చి లేబొరేటరీ ప్రాంతం.

సంగారెడ్డి టౌన్ మున్సిపల్ అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు

శ్రీయుతులు ఆగమయ్య, నారాయణ్‌దత్తు యెన్నిక

సంగారెడ్డి, డిసెం 19

సంగారెడ్డి టౌన్ మున్సిపల్ అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు శ్రీయుతులు ఆగమయ్య నారాయణ్‌దత్తు ప్రభృతులు యెన్నికైనారు. వీరుభయులు కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులే. టౌన్ మున్సిపాలిటీలోని 15 మంది సభ్యులలో 8 మంది కాంగ్రెసు పక్షానికి చెందినవారున్నారు. మిగతా 7 మంది స్వతంత్రులు.

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు గారికి సన్మానం

ఖమ్మం, డిసెం 19

స్థానికజ్ఞాన విద్యుత్ వాహిన్యాంధ్ర భాషా (విద్యార్థి సంఘ) నిలయంలో యీ నెల 28 వ తేదీ సాయంత్రం పండిత శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారికి సన్మానం జరుగుతుంది. శ్రీ కళ్వల వెంకటరాజారావు సన్మాన సభకు అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో శ్రీ పులాభొట్ల వెంకటేశ్వర్లు రచించిన శ్రీ ఆదిరాజు వీరభద్రరావు గారి జీవిత చరిత్రను ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం ఆవిష్కరిస్తారు.

కాంగోకు యు. ఎస్. సైనిక ప్రతినిధి వర్గం

న్యూయార్కు, డిసెం 19

కాంగోకు అమెరికన్ ప్రతినిధివర్గం ఒకటి త్వరలో వెళ్ళగలదు. ఇది కాంగోలోని సమితి సైనికదళం అవసరాల మదింపు చేయగలదు.

ఆర్మూర్ సమితి ఆర్థిక స్థాయీ సంఘనిర్ణయాలు

ఆర్మూర్, డిసెం 19

నిన్న ఆర్మూరు పంచాయితీసమితి ఆర్థికస్థాయీ సంఘ సమావేశము సమితిఅధ్యక్షులు శ్రీ గంగాధర్ రావు అధ్యక్షతన జరిగింది. సమితిలోపల పెట్టవలసిన పథకాలు వి.డి.ఓ. రిపోర్టు చదివిన పిదప సభలు ఆమోదించారు. శ్రీ గంగాధరరావు పేట అవాంతర పరిస్థితిగురించి మాట్లాడుచు సమితిసభ్యులు రక్షణనిధికాళాలు అధికంగా వసూలుచేయ వలయునని, ప్రజలకు ప్రస్తుత పరిస్థితుల విషయం ప్రబోధించవలయునని, పంటలు ఎక్కువ పండించుటకు శ్రద్ధవహించవలయునని ఉద్బోధించారు.

+ + +

నిన్న మధ్యాహ్నము జరిగిన పంచాయితీసమితి పౌరరక్షణ సంఘసమావేశమునకు శ్రీ గంగాధర్ అధ్యక్షతవహించారు. రక్షణ విరాళాలు సేకరించుటకు కార్యక్రమము నిశ్చయించుకొన్నారు. (మా.వి)

తుఫానుకు లోనయి 15 మంది మృతి

రంగూన్, డిసెం 19

ముప్పదిమంది ప్రయాణికులను మోర్లైన్‌నుండి మెర్గుయికి తీసుకొని వెళ్ళుతున్న మోటార్ శకటం గత అదివారం రాత్రి తుఫానుకు గురి అవడ వల్ల దాదాపు పదిహేనుమంది దుర్మరణం పాలయినారని భావింపబడుతున్నది.

3వ అసిస్టెంట్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్.

O. S. 144/1962

కె. పాపారావు ... వాది.

1. ఉదన్న వల్దు కతలప్ప
2. మాసన్న వల్దు చన్నప్ప
3. ఉటచిన్నప్ప వల్దు చన్నయ్య
4. చన్నప్ప వల్దు మాసన్న
5. బాలాయణ వల్దు చంద్రయ్య

} ప్రతివాదులు.

పై పేర్కొనబడ్డ ప్రతివాదుల పోలీసు నిమిత్తము ది 4-1-1963 తేదీన వాయిదా వేయబడియున్నది. సదరు తేదీన ఉదయం 10-30 గం॥ లకు ప్రతివాదులు స్వయముగా గాని వకీలుద్వారాగాని కోర్టులో హాజరుగానియెడల వారి పరోక్షమందు ఉత్తర్వులు చేయబడునని ఇందు మూలకముగా తెలియజేయడమైనది.

ఎం. కేశవరావు

వాది తరపు అడ్వొకేటు.

ప్రయాణీకుల కొక శుభవార్త!

ప్రయాణంలో 'హాయి' గొలిపే ప్రతివస్తువు

అన్ని రకముల హోల్ డాల్స్, సూట్ కేసులు, ఎటాచ్ కేసులు, డాక్యుమెంట్స్ కేసులు, వైల్స్ కేసులు, బ్రీఫ్ కేసులు మరియు అనేక రంగులలో సంచులు, పిల్లల దోమతెరలు, స్త్రీ, పురుషులకు స్వెట్టర్లు, మనీపర్సులు, బెల్టులు, పిక్ నిక్ సెట్స్, కెమేరా కేసులు మొదలగునవి మరియు ట్రాన్సిస్టర్లు—

* మన్నికగల వస్తువులకు
* నమ్మకమైన వ్యాపారమునకు
* సరసమైన ధరలకు

సన్ షైన్ స్టోర్

అబిడ్ రోడ్, హైద్రాబాద్ (4)కు దయచేయండి.

(ఆదివారములు మా షాపు తెరచియుండును)

(H H)

10 వ సంయుక్త వారం!

విశాల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ (తెలుగు)

తా: కాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల, మీనాకుమారి.

రాహత్-ముషీరాబాద్. 6-30 మరియు 9-30.

సెలెక్టు-బాల్లారం ఆటలు: 2-45, 6-30, 9-30.

2వ వారం! శ్రీ ప్రభాత్- నిజామాబాద్

తదుపరి మార్పు: రీగల్-సైదరాబాదు. పూర్ణాపిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

సారథి స్టూడియోస్:

ఆత్మ బంధువు

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ.

12 వ సంయుక్త వారం

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

దర్శకుడు: వి. మధుసూదనరావు

సంగీతం: ఘంటసాల

కమల్- హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—యునైటెడ్ ఆర్టిస్ట్.

నేడు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

భాగ్యరేఖ

(తెలుగు)

తా॥ ఎన్.టి. రామారావు, జమున, రేలంగి, సూర్యకాంతం, జానకి.

మనోహర్

సికింద్రాబాద్

ఉద్యోగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పోలీసు సబార్డినేటు సర్వీసులు - కానిస్టేబులు నియామకాలు.

ప్రకటన (తెలంగాణా జిల్లాలు)

పోలీసు కానిస్టేబిలు నియామకాలకై దిగువ ప్రదేశాలలో అభ్యర్థుల ఇంటర్వ్యూలు జరుగుతుంది. 1. హైదరాబాద్. 2. కరీంనగరం. 3. నిజామాబాద్. 4. ఖమ్మం. 5. అదిలాబాదు. 6. కమాండెంటు, ఎస్. ఎ ఆర్. పి. పి. ఎల్. అండర్ పాసు, హైదరాబాద్. 7. కమాండెంటు, I బటాలియన్, ఎ పి ఎస్ పి. చాంద్రాయణగుట్ట, హైదరాబాదు. 8. కమాండెంటు, IV బటాలియన్, ఎ.పి ఎస్ పి. కుమ్మూరు, వరంగల్. 9 పోలీసు డిప్యూటీ కమిషనర్, సి. ఎ. ఆర్. పేట్లాబుర్జు, హైదరాబాదు, ఆయా జిల్లా పోలీసు/యూనిటు కార్యాలయాలలో 1962 డిసెంబరు 27 వ తేదీన ఉ॥ 10-00 గంటలకు పై ఇంటర్వ్యూ జరుగుతుంది.

2. ఈ జిల్లా/యూనిట్లలో నియామకాలకు ముల్కీలు మాత్రమే అర్హులవుతారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు అభ్యర్థులు తమ దరఖాస్తులతోపా

3వ వారము

ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్

భార్యా భర్తలు

(తెలుగు)

తా॥ ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి రేలంగి, పద్మనాభం. గిరిజ.

దిల్‌షాద్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30

—నవయుగ

సెంట్రల్ రైల్వే

నోటీసు

488 డౌన్ హైదరాబాద్-నికింద్రాబాద్ పటిల్ రైలు ఈ క్రింది వేళలకు వచ్చుట వెంటనే అమలులోకి వచ్చును.

స్టేషనులు :	గం॥ ని.
హైదరాబాద్ (వి)	18-45
కైరతాబాద్ (వి)	18-55
హుస్సేన్ సాగర్ (వి)	19-05
నికింద్రాబాద్ (చే)	19-20

ఆచార్య వినోబాకు ఉబ్బసపు తీవ్రత

కలకత్తా నుండి డాక్టర్ల పయనం

కలకత్తా, డిసెం 19

మూర్షిదాబాదు జిల్లాలోని కండి సబ్‌డివిజన్‌లో పాదయాత్రా శిబిరంలో ఉన్న ఆచార్య వినోబాభావే ఉబ్బసపు వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నందున ఆయన చికిత్సకై గతరాత్రి కలకత్తా నుండి యిద్దరు ప్రముఖ డాక్టర్లు పంపబడ్డారు.

ఆచార్య భావే శిబిరం నుండి ఒక ప్రత్యేక కార్యకర్త నిన్న కలకత్తా వచ్చి ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌ను కలిశారు. వెంటనే ముఖ్యమంత్రి ఇద్దరు డాక్టర్లను పంపారు.

ఉబ్బసంవల్ల ఆచార్య భావేకు రాత్రిళ్ళు నిద్రేఉండడం లేదట; అయినాఆయన పదయాత్రమానలేదు

ఈ పరిస్థితుల్లోకూడా ఆయన నిన్న 10 మైళ్ళు నేడు 7 మైళ్ళు నడిచారు.

రేపే మా॥ 12-30 కు గొప్ప విడుదల

భర్తను బాగుచేయ ప్రయత్నించికూడా ఆమె విఫలమైంది. కాని సద్గుణ వుంజాన్ని తన వంశావళిలో నిక్షిప్త పరిచింది. ఆ మాతృమూర్తి ప్రార్థన అలా సఫల రూపం తాల్చింది.

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

దర్శకత్వం: మహబూబ్. సంగీతం: నౌషాద్.

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-నికింద్రాబాద్

డిసెంబర్ 31 శుక్రవారం నుండి 28 ఆదివారం వరకు రెండు థియేటర్లలోను 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ప్యాలెస్‌లో బుధవారం ఉ॥ 10-30 మంది 1-00 గం॥ మధ్యన మరియు అజంతాలో ఆటల వేళకుయత్నములో హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు లిబర్టీ- వాంబేడ్.

ఫ్రీ పాసులు ఏమాత్రం చెల్లవు

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

రేపే ఉ॥ 11-00 గం. గొప్ప విడుదల

యువకులకు ధైర్యసాహసములు కలిగించే నూతన కళా వస్తువు.

ఏ. వి. ఎమ్. స్టుడియోస్ సమర్పించు

మురుగన్ బ్రదర్స్:

ప్రజాశక్తి

తా: జి. వి. నరోజ, లీలా, కుమారి సరస్వతి, రామదాస్, అశోకన్, ఆనందన్.

దర్శకత్వం: ఎస్. పి. ముత్తురామన్ సంగీతం: విశ్వనాథన్ & రామమూర్తి

నౌరంగ్ & మినర్వా

వర్కండిషన్డ్, హైదరాబాద్ నికింద్రాబాద్

నౌరంగ్‌లో శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు: 11-00, 2-30, 6-00 9-30 || మినర్వాలో 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

రక్షణనిధికి పిన్నవయస్కుల విరాళం

నగరమేయర్‌కు రు.110 లు సమర్పణ

హైదరాబాదు, డిసెం 19

నికింద్రాబాదులోని న్యూ ఎవరేటరీ స్కూలుకు యిద్దరు విద్యార్థులు (కడోడ్ల వయసుగల బాలలు) స్వంతముగా రూ 110 లు విరాళం సేకరించి రక్షణనిధికి సమర్పించారు. ఈ మొత్తం నగరమేయర్ శ్రీమతి కుముదినీదేవికి గత ఆదివారంనాడు యిక్కడ జరిగిన ఒకసభలో అందజేయబడినది.

సెంట్రల్ రైల్వే సి. బాడ్ డివిజన్ సిబ్బందిచే నిధిసేకరణ

సెంట్రల్ రైల్వేకు చెందిన నికింద్రాబాదు డివిజన్ సిబ్బంది నిన్నటి వరకు రక్షణనిధికి రూ 1,28,588-31 న.పై. లు విరాళము సేకరించింది. లాలాగూడాలోని లోకోరన్నింగ్ షెడ్ సిబ్బంది మ్యూచుయల్ బెనిఫిట్ ఫండ్ పాలకవర్గం రూ 10 వేలు నిధికి అమర్చిపెట్టింది.

వల్లభాయ్ గ్రామస్తుల విరాళం

పాలేర్ పంచాయతీసమితిలోని వల్లభాయ్ గ్రామస్తులు రక్షణనిధికి రూ 450లు విరాళమిచ్చారు. ఇమ్మంతనసీల్దార్ శ్రీ ఎం. ఏ. హాఫీజ్‌కు స్థానిక సర్పంచ్ శ్రీ ఎ. రామారావు యీ మొత్తాన్ని అందజేస్తూ యీ గ్రామస్తులు గతంలో రు. 1150 లు రక్షణనిధికి విరాళంగా యిచ్చారని యిప్పుడు యిస్తున్నది మూడవవ కిస్తా దని చెప్పారు.

హరిజన వ్యవసాయ కూలీల విరాళం

గుండుగొలను శివారుగ్రామమైన లోగాపురంలోని హరిజన వ్యవసాయ కూలీలు ఒక రోజు వరికోతలుకోసి తద్వారా ఆర్జించిన కూలిమొత్తము రు. 2 వందలు రక్షణనిధికి విరాళంగా యిచ్చారు.

వనపర్తి పాలిటెక్నిక్ సంస్థ విద్యార్థులు సిబ్బంది దేశభక్తి

వనపర్తిలోని శ్రీ కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ సంస్థలోని విద్యార్థులు సిబ్బంది సంయుక్తంగా రక్షణనిధికి రు. 371-98 నయాపైసలు విరాళమిచ్చారు. ఈ మొత్తం గతవారంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీ నగేష్ యిక్కడికి వచ్చినప్పుడు ఆయనకు అందజేయబడినది. యుద్ధం ముగిసే వరకు ప్రతివారం రక్షణనిధికి విరాళం యివ్వడానికి పాలిటెక్నిక్ సంస్థ సిబ్బంది నిశ్చయించింది.

రాక పోకలు

రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు జనగామకు వెళ్లుతారు. అక్కడినుంచి హనుమకొండ. హసనపర్తి. ములుగు, ఏటూరునగరం, భద్రాచలం, మహబూబాబాదు, డోర్నకల్లులకు వెళ్ళి డిసెంబరు 28 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు

వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ. శారదారామిరెడ్డి నేడు కర్నూలుకు వెళ్లుమిరు. అక్కడినుంచి కోడుమూరుగుం ఎర్రగుడూరు. ఆదోని, కర్నూలు, నంద్యాలలకు వెళ్ళి, డిసెంబరు 28వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

ప్రణాళికలు: పంచాయతీరాజ్య శాఖల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి మండల సమావేశంలో పాల్గొనడానికై నేడు మద్రాసుకు విమానంలో బయలుదేరి వెళ్ళారు. రేపు సాయంత్రము 7-25 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

మారబడిన పర్యటన కార్యక్రమం ప్రకారం ఆయన డిసెంబరు 27వ తేదీ ఉదయం 8 గంటలకు తాండూరుకు బయలుదేరివెళ్ళి డిసెంబరు 29 వ తేదీ రాత్రి హైదరాబాదుకు తిరిగివస్తారు. ఇంతకుముందు డిసెంబరు 19 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రకటించబడిన పర్యటన రద్దు అయింది.

పొరుపు ఉద్యమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ యీనెల 16 రాజభవన్ అధికారులు సిబ్బంది సమావేశములో గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ ప్రసంగించారు.

చైనా వారి 'భవిష్యత్సామ్రాజ్యం'

సరిహద్దులగూర్చి పది ఇరుగుపొరుగు దేశాలతో వివాదం

చైనావారి సామ్రాజ్య కాంక్షను గురించి తెలుసుకోవాలంటే వారి పటాలు పరిశీలించండి. వారి మనసులో భవిష్యత్ దాశయాలు ఎలా ఉన్నాయో గ్రహించడానికి ఇది మంచిపద్ధతి. అటువంటివి- భవిష్యత్తులో గల అవకాశాలను బాగా వివరించేఒక పటంలియూ-పైహ్యూ రచించిన "ఆధునిక చైనా సంగ్రహ చరిత్ర" అనేఒక పాఠ్యగ్రంథంలో ప్రచురించబడింది. ఈపుస్తకాన్ని ఈతాంగ్ పుస్తకాల కంపెనీ 1954 మార్చిలో పెకింగ్‌లో ప్రచురించింది. ఆ పటంలో చైనాకన వని చెప్పుకొంటున్న ప్రాంతాలను చూపించి, ఆప్రాంతాలన్నీ 1840-1919 మధ్యకాలంలో "సామ్రాజ్యవాదులు" తమ చేతులనుంచి లాక్కున్నారని పేర్కొన్నది. వీటిలో ప్రస్తుతపు సోవియట్ గణతంత్రానికు చెందిన కజఖ్‌స్తాన్, కిర్గిజియా, తజికిస్తాన్‌లలోనూ, నేపాల్, భూటాన్, భారతదేశం, పాకిస్తాన్, బర్మా, మలయా, థాయిలాండ్, ఉత్తర,దక్షిణ-వీత్‌నామ్,లావోస్,కంబోడియాలలో హెచ్చుభాగాలు, సోవియట్ దూరప్రాచ్యంలో విస్తృత ప్రాంతం కూడా ఉన్నాయి.

చైనా వారి భవిష్యత్ సామ్రాజ్య విస్తరణ యొక్క స్థూల స్వరూపం ఎటువంటిదో దీన్నిబట్టి తెలుసుకొనవచ్చును.

మిత్రదేశాలైన అనేకదేశాల సరిహద్దుభూములు తనచే ఆంటుంది చైనా. ప్రస్తుతానికి భారత సరిహద్దు భూములపై తనహక్కులు ప్రకటించి, హఠాత్తుగా భారతదేశంపై దురాక్రమణ జరిపింది. చైనా కుతంత్రం ఏమిటో దీన్నిబట్టి ఇట్టే గ్రహించుకోవచ్చు. "ముందు పెద్దదేశం-భారత్‌పై విరుచుకుపడు- తెబ్బకొట్టు. ఆతర్వాత "శాంతియుత సంప్రదింపుల" ద్వారా లేదా "సరిహద్దురక్షకదళాల సహాయంతో" చిన్నచిన్న దేశాల సరిహద్దు వ్యవహారం పరిష్కరించుకోగలం" ఇదీ వారి మనసులో ఉద్దేశం.

1950లో చైనావారు ఉత్తరబర్మాలోని భామో ప్రాంతం అంతాకూడా చైనాభూభాగం క్రింద చూపుతూ ఒక భూగోళపటం ప్రకటించారు. ఈ పటములోసరిహద్దు "నిర్ణయించబడనిది"గా చూపబడింది. ఇందుకు బర్మా నిరసన తెలిపింది. ఇందుకు పెకింగ్ ఏదో పాత చైనాజాతీయపటం సవరింపబడకుండా పునర్ముద్రించడం జరిగింది" అని కుంటి సమాధానం చెప్పింది.

ఇటువంటి సమాధానమే చౌఎన్ లై భారతప్రధాని శ్రీ నెహ్రూకుకూడా ఇచ్చారు. భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలు చైనాకు చెందినట్లుగా చూపించారేమిటని 1952లో నెహ్రూ ప్రశ్నించినప్పుడు ఈ సమాధానము వచ్చింది. ఆతర్వాత 1953, 1955 సంవత్సరాలలో ప్రచురించబడిన చైనావారిపటాలలో బర్మాకు చెందిన వివిధ భాగాలు చైనాకు చెందినవిగా చూపబడింది. ఇక ఆతర్వాత 1955 లో నిర్వివాదంగా బర్మాకు చెందిన 1000 చ.మైళ్ళ పైచిలుకు విస్తీర్ణము గల ప్రాంతం చైనా సరిహద్దు రక్షక దళాలు ఆక్రమించాయి.

1956లో ప్రధానమైన నాల్గుసుదీర్ఘ సంవత్సరాలు గడిచిన సంప్రదింపుల ఫలితముగా 1960 జనవరిలో చైనా బర్మాసరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈఒప్పందంలో చైనా ప్రభుత్వము ప్రస్తుతం ఇండియావిషయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కల్పించిన చట్టవిరుద్ధమైన రేఖ అని వాదిస్తున్న మెక్ మోహన్ రేఖను సరిహద్దురేఖగా గుర్తించింది. ఆతర్వాత చైనావారు తాము బలవంతంగా ఆక్రమించుకొన్న భూభాగం విడిచిపెట్టేసి తమవాక్కులు వదులుకొన్నారు.

1960, ఆగస్టు 11 వ తేదీన చైనా నేపాల్ సరిహద్దు వ్యవహారాల సంఘం నెలకొల్పబడింది. 1961 అక్టోబర్ 6వ తేదీన చైనా- నేపాలు సరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

అంతకుముందు 1958 లో "ఎవర్ గ్రీన్" అనే ఒక చైనా యువజన పత్రిక ఎవరెస్టు పర్వతం చైనా సరిహద్దుగా చూపిస్తూ ఒక భూగోళ పటం ప్రచురించింది. 1961 వ సంవత్సరపు ఒప్పందంలో తమ చైనుమంచి పర్వతారోహణకు అవకాశం-హక్కు ఉన్నదని సూచిస్తూ తమ సరిహద్దు రేఖ పర్వతం మీదుగా ఉన్నదంటూ ఒక నిబంధన ఉన్నది. తమ పొరుగు దేశాలతో తమ శాంతియుత సంబంధ బాంధవ్యాలకు నిదర్శనముగా చైనా ప్రభుత్వం మాటి మాటికి బర్మా, నేపాల్ దేశాలతో జరిగిన ఈ ఒప్పందాలను గొప్పగా ఎత్తి చూపించింది. కాని ఈ ఒప్పందాలు కుదుర్చుకోడానికి చైనా అంగీకరించిన సూత్రాలు ఇండియా విషయంలో మాత్రం వర్తించవని ప్రపంచానికి చిప్పి చెప్పకపోవడమే గమనించవలసిన ముఖ్యవిషయం "సామ్రాజ్యవాదపు" మెక్ మోహన్ రేఖను బర్మా విషయంలో అంగీకరించి అదే రేఖను భారతదేశం విషయంలో చట్ట "విరుద్ధమైన"దని వాదిస్తున్నది. ఇది చైనా వారి వికండవాద పద్ధతి.

పాకిస్తాన్ నిరసన

1958 ఏప్రిల్ 2 వ తేదీన పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ అబ్దుల్లాఖాన్ కరాచీలో పాకిస్తాన్ పార్లమెంటులో కాశ్మీర్ ఉత్తరప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దులను చైనా సేనలు ఆక్రమించాయని ప్రకటించారు. పూర్తి వివరాలు అందచేయడానికి ఆయన నిరాకరించారు.

1959 లో పాకిస్తాన్ ఆక్రమణ క్రిందఉన్న ఆజాద్ కాశ్మీర్ లో దాదాపు 15000 చదరపు కిలోమీటర్ల ప్రాంతం చైనా భూభాగం క్రింద చూపుతూ చైనావారు ఒక భూగోళ పటం ప్రచురించారు. అయితే ఇంతవరకు చైనా ప్రభుత్వం ఈ ప్రాంతంపై అధికారికంగా ఎటువంటి హక్కులు ప్రకటించలేదు.

కరాచీకి చెందిన "డాన్" అనే పత్రిక (1959 అక్టోబర్ 8 వ తేదీ) సంపాదకీయంలో ఇలా వ్రాసింది:

2000 మైళ్ళ పొడవున ఉన్న మెక్ మోహన్ రేఖలో ఎక్కువ భాగం భారతదేశానికి సంబంధించినది. పెకింగ్ కామ్రేడ్లకు మాకు సంబంధించినంత వరకు ఒక విషయం చెప్పడం మా విధి అని భావిస్తున్నాం. ఏ సమయంలో అయినాసరే ఎటువంటి లొంగుబాటు ఉండదు. మెక్ మోహన్ రేఖ యొక్క పవిత్రత కాపాడి తీరవలసిందే. భూగోళ పటాలు ఉండనీ లేకపోనీ మాభాగంలో ఒక అంగుళం పోయినా ఎంత మాత్రం సహించేది లేదు".

సరిహద్దు గుర్తింపు నిమిత్తం చైనా పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నాయి. కాశ్మీర్ లో తమ సరిహద్దు అంటూ ఎటువంటి పరామర్శ లేకుండా ఎటువంటి హక్కుకూడా లేదని స్పష్టం చేస్తూ 1960 మే 10వ తేదీన భారత దేశం ఇటు పాకిస్తాన్‌కు,అటు చైనాకు నిరసన తెలియజేసింది.

రష్యాపై కూడా చైనా హక్కు

రష్యాకు చెందిన సరిహద్దు ప్రాంతాలపై కూడా చైనా తనకు హక్కు ఉన్నట్లు ప్రకటించింది! చైనా-మంగోలియాసరిహద్దు "నిర్ణయించబడని" సరిహద్దుగా పరిగణిస్తున్నది చైనా.

మంచూరియా సరిహద్దు విషయములో చైనావారి భూగోళ పటాలు, రష్యావారి పటాలలో కొంత వైరుధ్యం కన్పిస్తున్నది. అముర్, దాని ఉపనది యుస్సూరీల సంగమ స్థానంవారి సరిహద్దు. ఇక్కడ సుమారు 80 కిలోమీటర్ల పొడవుగల ఒక చిన్న దీవి ఉన్నది. ఈదీవి రష్యాలో చేరిఉన్నట్లు రష్యా దేశపు భూగోళ పటాలలో చూపించబడి ఉన్నది. మరోవంక ఈదీవి చైనాకు చెందినదని చైనావారి భూగోళ పటాలలో చూపించబడి ఉంది. రష్యాకు చెందిన ఖబరోవస్క్ పట్టణం నిమ్న యాంగ్ పశ్చిమాగ ప్రాంతంలో చైనా రష్యా సరిహద్దుల విషయంలో కూడా చైనా-రష్యా భూగోళ పటాలలో ఎంతో వ్యత్యాసం కన్పిస్తున్నది.

—"గరుడ"

నేడే బొంబాయికి రాష్ట్రపతి రాక

బొంబాయి, డిసెం 19

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ రేపు ఉదయం ఇక్కడికి వస్తున్నారు. భారతాధ్యక్షుని హోదా స్వీకరించిన తర్వాత బొంబాయికి రానుండటము ఇదే మొదటిసారి. వీరు భారతీయ విద్యాభవన్ రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు. పోవాయిలో ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ స్నాతక ప్రదానాన్ని చేస్తారు.

భూసార సంస్కరణ పథకం

హైదరాబాదు, డిసెం 19

1962-63వ సంవత్సరంలో విశాఖపట్టణం జిల్లా, చిత్తపల్లి లోనూ, శ్రీకాకుళం జిల్లా గుమ్మడిలక్ష్మీపురం పంచాయితీ ప్రాంతాలలోనూ భూసార సంరక్షణ పథకాలను అమలు జరపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. యీపథకం అమలుకై రు. 9, 62, 950 లను కూడా ప్రభుత్వం మంజూరుచేసింది. లోగా జారీచేసిన ఉత్తర్వులను రద్దుపరచడం జరిగింది.

ఆలిండియా సైన్సు టీచర్ల మహాసభలు

హైదరాబాదు, డిసెం 19

ఆలిండియా సైన్సు టీచర్ల సంఘ 7వ వార్షికమహాసభ యీనెల 26, 27. 28 తేదీలలో బేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్ స్కూలులోజరుగుతుంది. కేంద్ర విద్యాశాఖ శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ (యీనెల 26వ తేదీ మధ్యాహ్నం) మహాసభను ప్రారంభిస్తారు. మహాసభా సందర్భములో సైన్సు ఎగ్జిబిషను నిర్వహించబడుతుంది.

శ్రీ పి. ఆర్. సుందరం

నికింద్రాబాదు, డిసెం 19

బొలారం కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. ఆర్. సుందరం నికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. తర్వాత ఆయన ఉద్దంపూర్‌కు వెళ్ళారు.

నిక్కిం-భూటాన్‌లలోని భారత పొలిటికల్ ఆఫీసర్

గాంగ్‌టక్, డిసెం 19

నిక్కిం-భూటాన్‌లలోని భారతీయ పొలిటికల్ ఆఫీసర్ శ్రీ బి. కె. బహదూర్ సింగ్ నేడుకలింపాంగ్ వెళ్ళారు. ఆయనభూటాన్ ప్రధాని తిమ్మిడోర్జీని అక్కడ కలుస్తారు.

వైద్య పరీక్షకై కలకత్తా వెళ్ళి ఉన్న నిక్కిం మహారాజాకూడా యీ ఉదయం విమానంలో గాంగ్‌టక్ చేరారు.

పశ్చిమబెంగాల్ శాసన మండలిలోని కమ్యూనిస్టు సభ్యునిచే పార్టీకి రాజీనామా

కలకత్తా, డిసెం 19

పశ్చిమ బెంగాల్ శాసన మండలి కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ స్నేహాంశు కె. ఆచార్య కమ్యూనిస్టు పార్టీమండి రాజీనామా ఇచ్చారు. ఆయన భార్య శ్రీమతి సుప్రియ కూడా పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. తాము వృత్తిరీత్యా పర్యటనలో ఉండగలుకావున శాసన మండలి సమావేశాలకు హాజరుకాజాలనని సెలవుకూడా శ్రీ ఆచార్య పొందారు

వెండి బంగారు ధరలు

సమదాల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెంబర్ - 4890

హైదరాబాద్, డిసెం19

బంగారము	115-00
ఆర్నోక్ చిప్	115 50
నగలు	85-00
వెండి [1.కిలో]	204-00
చిల్లర 10 వగ్గములు	2-10

ఆంధ్రప్రదేశ్ గవర్నరు డిసెంబరు 30వ తేదీన

హైదరాబాదు నుంచి సతీ సమేతముగా బయలుదేరి వాల్తేరు వెళ్తారు. అక్కడ వేరు విడిదిలో అయిదు రోజులు మకాముచేసి జనవరి 6వ తేదీ ఉదయము హైదరాబాదుకు తిరిగి వస్తారు.

మంత్రి అలిపాటిచే రెండు రైఫిళ్లు విరాళం

హైదరాబాద్, డిసెం 19

మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలిపాటి వెంకట్రామయ్య రెండు రైఫిళ్లను రాష్ట్ర ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు. చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ రైఫిళ్లను పోలీసు కమీషనర్‌కు పంపారు. వీటిని అవసరమైతే హోంగార్డు దళాల వాడకానికి యివ్వవచ్చునని శ్రీ పాయ్ ప్రస్తావించారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

(ఆరోగ్య విభాగం)

హైదరాబాద్-దక్కన్.

రి- కాల్ టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన వస్తువుల పట్టయి నిమిత్తం సమూనాలతో సహా దరఖాస్తులు 28-12-1962 నాటి సాయంత్రం 1 గంట లోపుగా అందునట్లు కోరబడుతున్నవి. ఆ రోజున పేర్కొనబడిన సమయం దాటివాత వచ్చే టెండర్లేవీ కూడా తీసుకొనబడవు. టెండర్‌లో పేర్కొనబడిన అమ్మకం పన్ను, ఇతరదార్జీలు కలుపుకొనినవై ఉండాలి. అంచనా మొత్తంలో 2 శాతం డబ్బు ధరావతుపైకంగా హైదరాబాదు నగరంలోని స్టేట్ బ్యాంకు శాఖలో చెల్లించాలి. టెక్కులు తీసుకోడవు. నమూనాలు తీసుకొనాగాని ధరావతు పైకం చెల్లించినప్పుడేగాని చలాన్ తీసుకొనాను పంపే టెండర్లు దరఖాస్తులు పరిశీలించబడవు.

	కావలసిన మొత్తం	అంచనా మొత్తం
1. పూర్తి పొడవు ఉండగల సాధారణ చీపురుకట్టలు:	20 వేల కిలోగ్రాములు	రు. 6000/
2. కొబ్బరిచీపుళ్లు, తుడ చీపుళ్లు	400	రు. 500/-
3. 16 అంగుళాల వ్యాసం గల ఇనుప గంపలు	100	రు. 500/-

సం. కమిషనర్.

రేపే సా॥ 2-45 లకు గొప్ప విడుదల

21-12-62 నుండి

అయ్యో రాత! ఏం చెప్పను! దిక్కుమాలిన పిల్లలందర్ని పెంచేసరికి నాతలప్రాణం తోకకి వస్తోంది. దానికి తగ్గట్టు మాఆఁఇల్లో డాక్టరమ్మ. పోసే పురుళ్లన్నీ అలాంటివే. మాశరణాలయాబిడ్డొక దిక్కుమాలిన కుర్రాణ్ణి పంపింది. వాడిపేరు "చిరంజీవి." విసిరేసిన కొసరువంకాయంత లేదు, అన్నం చాలడం లేదని అడగడానికొచ్చాడు. వెధవని, తిరుగుబాటు చేస్తుబ్బాడని వెళ్లగొట్టేశాం. దానిపవితం వమైంకోతెలుసా!!

విజయగోపాల్ వారి.

చిట్టి తమ్ముడు

దర్శకత్వం తిలక్ పూర్ణా ప్రసాద్

సంగీతం: పెండ్యాల.

తా॥ కాంతారావు, రాజనాల, రామకృష్ణ, రమణారెడ్డి, శరదలాక్ష, బాలకృష్ణ, కె. వి. ఎస్. శర్మ, వి. ఎస్. ఆర్, కాంచనలోకన, సంధ్య, సూర్యకాంతం, మున్నగువారు.

గెస్టు తారలు: అగ్గయ్య, దేవిక.

దిల్‌షాద్ హైదరాబాద్. మనోహర్ నికింద్రాబాద్. మార్కండేయ వరంగల్.

ఆటలు: 2-45, 6-15. 9-30.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

జాతీయరక్షణనిధి సహాయార్థం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారక్షణ కమిటీ

(సాంస్కృతిక కార్యక్రమాలు)

సమర్పించు

మనోరంజకరమైన నృత్యవాటికలు

రుమేరి సిస్టర్స్ & బృందము

(బాంబే)

వారిచే ఈ క్రింది ప్రదేశములలో ప్రదర్శించబడును

22-12-1962 (శనివారము) రాత్రి 7-00 గం॥ సహాన్‌షా మహల్ - విజయవాడ.

23-12-1962 (ఆదివారము) శ్రీ వెంకటలక్ష్మి టాకీస్ - ఖమ్మం.

25-12-1962 (మంగళవారము) సా॥ 6-30 గం॥ రవీంద్ర భారతి- హైదరాబాద్.

26-12-1962 (బుధవారము) పాలిటెక్నిక్ స్టేడియం - వరంగల్. టికెట్లు కలెక్టర్ కార్యాలయము, మరియు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కార్యాలయముల నుండి పొందగలరు.

రేపే సా॥ 2-45 గం॥ విడుదల

డి. వి. యస్. ప్రొడక్షన్స్

పెళ్లి పిలుపు

(తెలుగు)

తా॥ యస్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, వి. యస్. ఆర్. కన్నాంబ, సూర్యకాంతం.

సాగర్ టాకీస్

హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45; 6-00, 9-30 గం॥

—పూర్ణా రిలీజ్.

Edited printed and published by N. Nrotham Reddy M. A. for the Golkonda puabli cation Ltd at Golkonda printing press Hyderabad(A.P)